జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 14, మే 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం


## వైసీపీ రెక్కలు విరిచేస్తున్న గూండాగిరి



2లో

# పోటెత్తిన ఓటు

- ఏపీలో వెల్లువెత్తిన ఓటు స్వామ్యం
- 84 శాతం పోలింగ్‌తో రికార్డు
- రాత్రి వరకూ కొనసాగిన పోలింగ్
- పెరిగిన ఓట్ల శాతంతో టీడీపీ ఖుషీ
- ఇది జగన్ ప్రభుత్వానికి వ్యతిరేక సంకేతమన్న వ్యాఖ్యలు
- పక్క రాష్ట్రాల నుంచి పోటెత్తిన ఓటర్లు
- ఓటర్లపై వైసీపీ దౌర్జన్యాలు
- ఓటరును కొట్టిన తెనాలి వైసీపీ ఎమ్మెల్యే
- పల్నాడులో మళ్లీ బాంబుల మోత
- కన్నాపై అంబటి అనుచరుల దాడికి యత్నం
- కాసు మహేష్, వంశీకి చుక్కెదురు
- ఎంపి లావు వాహనాలు ధ్వంసం
- నర్సరావుపేటలో ఎదురెదురు దాడులు
- గాలిలో కాల్పులు
- తాడిపత్రిలోనూ అవే దృశ్యాలు
- ఎస్పీ కారుపైనే వైసీపీ మూకల రాళ్లదాడి
- పల్నాడు కలెక్టర్ తీరుపై కూటమి అసంతృప్తి
- సరిపోని పోలీసు బలగాలు
- ఎస్పీ సమన్వయం భేష్
- స్వార్వత్రిక ఎన్నికలు పీస్ 'ఫుల్'



(మార్తి సుబ్రహ్మణ్యం)

ఏపీలో ఎన్నికలు సక్రమంగా జరగవేమోనన్న సీఎం జగన్ అనుమానాలను పటాపంచలు చేస్తూ, ఎన్నికల సంఘం సార్వత్రిక ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించింది. పల్నాడు జిల్లా, అనంతపురంలో మినహా ఎక్కడా ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగలేదు. అయితే చాలా జిల్లాల్లో స్థానిక సీఐ, ఎస్ఐలు అధికార పార్టీకి కొమ్ముకాశారన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. తెనాలి ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ స్వయంగా ఓటరుపై దాడి చేయడం, దర్శిలో టీడీపీ అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మిపై హత్యాయత్నం, సత్తెనపల్లిలో టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణపై మంత్రి అంబటి అనుచరుల దాడి యత్నం, మాచర్లలో టీడీపీ అభ్యర్థి కారు దహనం వంటి ఘటనలు చోటు చేసుకున్నాయి.

ప్రధానంగా రాత్రి కడపటి వార్తలు అందే సమయానికి 84 శాతం వరకూ ఓట్లు పోల్ అయినట్లు తెలుస్తోంది. ఇది రాష్ట్ర చరిత్రలోనే ఒక రికార్డు. పోలింగ్ కోసం ఒక్క హైదరాబాద్ నుంచే దాదాపు 10 లక్షల మంది ఏపీకి తరలివెళ్లారు. బెంగళూరు, చెన్నైతోపాటు, విదేశాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో, తమ సొంత ప్రాంతాలకు తరలివెళ్లి ఓటు హక్కు వినియోగించుకోవటం, ఈసారి ఎన్నికల్లో విశేషం. పెరిగిన ఓటింగ్ శాతంపై టీడీపీ ఖుషీతో కనిపిస్తోంది.


ఆ మేరకు కూటమికి 125 నుంచి 135 సీట్ల వరకూ రావచ్చని పార్టీ వర్గాల అంచనా. ప్రధనాంగా కొత్త ఓటర్లు, మహిళలు, యువకుల సంఖ్య పోలింగ్ కేంద్రాల్లో ఎక్కువగా కనిపించడమే దానికి కారణం. ఇప్పటికే 5 లక్షలమంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా, తమ ఓటు హక్కు వినియోగించుకున్న విషయం తెలిసిందే. సీఎం జగన్ పులివెందులలో, టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు, యువనేత లోకేష్ అమరావతిలో, జనసేనాధిపతి పవన్ మంగళగిరిలో తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.

తెనాలిలో వైసీపీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్, పోలింగ్‌బూత్‌లో ఓటరుపై చేయి చేసుకున్న ఘటన, కీలకమైన పోలింగ్ సమయంలో వైసీపీని ఆత్మరక్షణలో పడేసింది. ఆ ఘటన సోషల్‌మీడియా ద్వారా రాష్ట్రమంతటికీ తెలిసిపోవడంతో, ఓటర్లు వైసీపీపై భగ్గుమన్నారు. ఫలితంగా ఈసీ ఆదేశాలతో ఎమ్మెల్యేను గృహనిర్బంధం చేశారు. దర్శిలో టీడీపీ అభ్యర్థి లక్ష్మిపై వైసీపీ కార్యకర్తలు హత్యాప్రయత్నం చేసిన వైనం ఉద్రిక్తతకు దారితీసింది. ఆయా కేంద్రాల్లో తిరిగి రీపోలింగ్ నిర్వహించాలని డిమాండ్ చేస్తూ ఆమె ధర్నా చేశారు.

సత్తెనపల్లిలో మాజీ మంత్రి మిగతా.. 2లో

# కొత్త చరిత్రకు ఇది శ్రీకారం

- ఎక్కడా వెనక్కి తగ్గని ఓటరు ధైర్యానికి వందనం
- రాష్ట్రానికి ఇకపై అన్నీ మంచి రోజులే
- పోలింగ్ కేంద్రాలకు తరలి వచ్చిన ప్రతి ఓటరుకు హృదయపూర్వక ధన్యవాదాలు
- ఓటర్లకు టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు కృతజ్ఞతలు



మంగళగిరి,మహానాడు:

రాష్ట్ర ఎన్నికల చరిత్రలో ఈరోజు ఒక ప్రత్యేకమైన రోజు. ఓటు వేయడానికి ప్రజలు చూపించిన ఉత్సాహం, వారిలో వెల్లివిరిసిన చైతన్యం చూసాక కొత్త చరిత్రకు ఇది శ్రీకారం అనిపించింది. అరాచకానికి ముగింపు పలికి ప్రజాస్వామ్య పాలన సాధించుకోవాలనే కసి పోలింగ్ కేంద్రాలకు వచ్చిన ప్రతి ఓటరు లోనూ స్పష్టంగా కనిపించింది. ఒకే రకమైన సంకల్పంతో ఓటు వేయడానికి వందల, వేల కిలోమీటర్ల దూరం నుంచి వచ్చారు ప్రజలు. ఆర్థిక భారాన్ని, ఎండ వేడిమిని, ప్రయాణ కష్టాన్ని ఓర్చుకుని రాష్ట్రం కోసం పోలింగ్ కేంద్రాలకు తరలి వచ్చిన ప్రతి ఓటరుకు హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలుపుతున్నాను.

ఓటమి భయంతో భయోత్పాతం సృష్టించి పోలింగ్ ను తగ్గించడానికి వైసీపీ నేతలు హింసకు పాల్పడినా ఎక్కడా వెనక్కి తగ్గని ఓటరు ధైర్యానికి వందనం. ఇప్పటి వరకు ఉన్న పరిస్థితురాష్ట్ర ఎన్నికల చరిత్రలో ఈరోజు ఒక ప్రత్యేకమైన రోజు. ఓటు వేయడానికి ప్రజలు చూపించిన ఉత్సాహం, వారిలో వెల్లివిరిసిన చైతన్యం చూసాక కొత్త చరిత్రకు ఇది శ్రీకారం అనిపించింది. అరాచకానికి ముగింపు పలికి ప్రజాస్వామ్య పాలన సాధించుకోవాలనే కసి పోలింగ్ కేంద్రాలకు వచ్చిన ప్రతి ఓటరు లోనూ స్పష్టంగా కనిపించింది.

ఒకే రకమైన సంకల్పంతో ఓటు వేయడానికి వందల, వేల కిలోమీటర్ల దూరం నుంచి వచ్చారు ప్రజలు. ఆర్థిక భారాన్ని, ఎండ వేడిమిని, ప్రయాణ కష్టాన్ని ఓర్చుకుని రాష్ట్రం కోసం పోలింగ్ కేంద్రాలకు తరలి వచ్చిన ప్రతి ఓటరుకు హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలుపుతున్నాను.

ఓటమి భయంతో భయోత్పాతం సృష్టించి పోలింగ్ ను తగ్గించడానికి వైసీపీ నేతలు హింసకు పాల్పడినా ఎక్కడా వెనక్కి తగ్గని ఓటరు ధైర్యానికి వందనం. ఇప్పటి వరకు ఉన్న పరిస్థితులు చూస్తే 80 శాతానికి పైగా పోలింగ్ నమోదయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇది శుభసూచకం.రాష్ట్ర ప్రయోజనాల కోసం కూటమిగా కలిసివచ్చిన మూడు పార్టీలను అర్థం చేసుకుని ఆదరించిన మీకు ధన్యవాదాలు. రాష్ట్రానికి ఇకపై అన్నీ మంచి రోజులే. ఏపీ ప్రజల స్ఫూర్తికి మరోమారు ధన్యవాదాలు..

## రాష్ట్రంలో పోలింగ్ ప్రశాంతం

- సా.5 గం.కు 68.04 % పోలింగ్ నమోదు,మంగళవారం తుది ప్రకటన
- ఇప్పటి వరకూ రీపోలింగ్ కు సంబందించి ఎటు వంటి ఫిర్యాదులు లేవు
- మెరుగైన ఓటర్ల జాబితాలో ఓటు మిస్సింగ్ అనే ఫిర్యాదులు రాలేదు
- అధిక సంఖ్యలో యువ ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు
- స్ట్రాంగ్ రూమ్ లలో నిరంతర నిఘా మధ్య ఓటింగ్ యంత్రాలు సురక్షితం
- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా





అమరావతి మే 13:

చెదురుమదురు సంఘటనల మినహా రాష్ట్రంలో ఎన్నికలు ఎంతో ప్రశాంతంగా జరిగాయని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా పేర్కొన్నారు. సాయంత్రం 5.00 గంటలకు 68.04 % పోలింగ్ నమోదు అయిందని, మంగళవారం తుది పోలింగ్ శాతాన్ని ప్రకటిస్తామని తెలిపారు. ఇప్పటివరకూ రీపోలింగ్‌కు సంబందించి ఎటు వంటి ఫిర్యాదులు లేదని, మెరుగైన మిగతా.. 2లో

## రాష్ట్ర ప్రజల తెగువకు పాదాభివందనం

- టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి : నారా లోకేష్

మంగళగిరి,మహానాడు:

రాష్ట్రంలో ప్రజాతీర్పును తారుమారు చేసేందుకు అధికార పార్టీ చేసిన అన్ని ప్రయత్నాలను తిప్పి కొడుతూ, పోలింగ్ కేంద్రాలవద్ద ఓట్లతో తిరుగుబాటు చేసిన ఆంధ్ర ప్రదేశ్ ప్రజానీకానికి నా అభినందనలు. తెల్లవారుజాము నుంచే పోలింగ్ కేంద్రాల వద్ద ప్రజలు ఓటుహక్కు వినియో గించుకునేందుకు బారులు తీరడం వెల్లివిరిసిన ప్రజా చైతన్యానికి నిదర్శనం. భావితరాల భవిష్యత్తు కోసం అరాచకశక్తులకు ఎదురొడ్డి ఎపి ప్రజలు చూపిన తెగువ చరిత్ర పుటల్లో నిలచిపోతుంది.



ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు ఉప్పెనలా పోలింగ్ కేంద్రాలకు తరలి వచ్చిన ఓటరు దేవుళ్లకు పాదాభివందనాలు తెలియజేస్తున్నాను. పార్టీ కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా శ్రమించిన నాయకులు, కార్యకర్తలందరికీ ధన్యవాదాలు.



## ఏబీవీ ఓటూ తీసేశారు!

- డిసెంబరు వరకూ ఓటర్ల జాబితాలో
- జనవరి తర్వాతనే మాయం
- దంపతులిద్దరి పేర్లూ గాయబ్
- నోటీసులు ఇవ్వలేదన్న ఏబీ
- తేల్చుకుంటానని స్పష్టీకరణ
- గతంలో నిమ్మగడ్డ ఓటునే తొలగించిన జగన్ సర్కారు
- ఇప్పుడు ఆ జాబితాలో ఏబీవీ
- ఏబీని వెంటాడుతున్న జగన్ సర్కారు

(మార్తి సుబ్రహ్మణ్యం)

ఏపీ డీజీపీ స్థాయి అధికారి ఏబీ వెంకటేశ్వర రావును సస్పెండ్ చేసి, పోస్టింగ్ ఇవ్వకుండా ఐదేళ్లపాటు విజయవంతంగా మిగతా.. 2లో

## తెలంగాణలో ఎన్నికలు ప్రశాంతం

- 65 శాతం పోలింగ్
- కాంగ్రెస్‌కే జైకొట్టిన మైనారిటీలు
- మెదక్, వరంగల్‌లో పోటీ ఇచ్చిన బీఆర్ఎస్
- కాంగ్రెస్-బీజేపీ మధ్యనే పోటీ
- హైదరాబాద్ బీజేపీ అభ్యర్థి మాధవీలతపై కేసు
- హైదరాబాద్‌లో ఓటింగ్‌కు విముఖత చూపిన మైనారిటీలు
- తొలిసారి ఇళ్లకు వెళ్లి ఓటర్లను అభ్యర్థించిన మజ్లిస్
- నల్లగొండ కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్‌కు అత్యధిక మెజారిటీ?

(అన్వేష్)

తెలంగాణలో పార్లమెంటు ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. కడపటి వార్తలు అందే సమయానికి, 65 శాతం పోలింగ్ జరిగినట్లు తెలుస్తోంది. ఈ ఎన్నికల్లో మెదక్-వరంగల్‌లో గట్టి పోటీ ఇచ్చిన బీఆర్ఎస్, మిగిలిన స్థానాల్లో పెద్దగా ప్రభావం చూపలేదని సమాచారం. మిగిలిన అన్ని స్థానాల్లో కాంగ్రెస్-బీజేపీ మధ్య హోరాహోరీ సాగినట్లు కనిపించింది. అయితే హైదరాబాద్, సికింద్రాబాద్ పార్లమెంటు నియోజకవర్గాల్లో ఓటర్లు పెద్దగా బయటకు మిగతా.. 2లో




## దర్శి ఎమ్మెల్యే అభ్యర్థిపై కత్తులతో దాడి యత్నం



- పోలింగ్ బూత్ సమీపంలో వైసీపీ గూండాల అరాచకం
- ఇద్దరు టీడీపీ కార్యకర్తలకు గాయాలు

దర్శి, మహానాడు:

దర్శి మండలం బొట్లపాలెం గ్రామంలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిపై వైసీపీ గూండాలు కత్తులతో దాడికి యత్నించారు. రెండురోజుల క్రితం టీడీపీ కార్యకర్త సుబ్బును కొట్టి భయబ్రాంతులకు గురి చేశారు. ఈ నేపథ్యంలో సోమవారం ఎన్నికల సందర్భంగా ఓటమి భయంతో వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఇదే గ్రామంలో మరో ఇద్దరిని కొట్టి గాయపరిచారు. అయితే వివరాలు తెలుసుకునేందుకు వచ్చిన టీడీపీ అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మిపై కత్తులు చూపించి దౌర్జన్యం చేస్తూ దాడికి యత్నించారు. అక్కడే



ఉన్న పోలీసు సిబ్బంది అడ్డుకోకుండా చూస్తూ ఉండిపోయారు. ఈ సందర్భంగా గొట్టిపాటి లక్ష్మి పోలీసులు, వైసీపీ శ్రేణుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓటమి భయంతో బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, వెంకాయమ్మ ఈ గ్రామానికి పోలింగ్ బూత్ దగ్గరకు వచ్చి రెచ్చగొట్టా రని, వారు ఇక్కడికి వచ్చి వెళ్లిన తర్వాతనే టీడీపీ, జనసేన కార్యకర్తలపై దాడులకు దిగినట్లు తెలిపారు. ఒక మహిళా డాక్టర్ అని కూడా చూడకుండా బూతులు తిడుతూ తనపై కత్తులతో దాడి చేసే ప్రయత్నం చేయడం సిగ్గుచేటని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయేది కూటమి ప్రభుత్వమేనని, తాను గెలవబోతున్నానన్న అక్కసుతో ఓటమి భయం తో వైసీపీ గూండాలు ఇటువంటి చర్యలకు పాల్పడటం తగదన్నారు. టీడీపీ శ్రేణులు ధైర్యంగా ఓటేయాలని, తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ మంగళవారం 14, మే 2024

## పోటెత్తిన ఓటు

(మొదటిపేజీ తరువాయి..)

కన్నాపై, మంత్రి అంబటి అనుచరులు దాడికి యత్నించిన వైనం ఉద్రిక్తతకు దారితీసింది. స్కూలు లోపలి నుంచి కన్నా వాహనంపై రాళ్లు వేశారు. ఇక మాచర్లలో టీడీపీ అభ్యర్థి బ్రహ్మారెడ్డి కారును వైసీపీ మూకలు తగులబెట్టారు. మహిళలని కూడా చూడకుండా దాడులు చేశారు. ఎమ్మెల్యే పిన్నెల్లి, ఆయన సోదరులు పట్టణంలో స్వైరవిహారం చేయడంతో, పోలీసులు వారిని గృహనిర్బంధంలో ఉంచారు. అటు నరసరావుపేటలో కూడా ఘర్షణలు చెలరేగాయి. వైసీపీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి ఆసుపత్రిపై టీడీపీ కార్యకర్తలు దాడిచేయగా, టీడీపీ అభ్యర్థి డాక్టర్ అరవిందబాబు కారుపై వైసీపీ కార్యకర్తలు దాడికి యత్నించారు. దానితో గోపిరెడ్డిని గృహ నిర్బంధం చేశారు. ఎంపి అభ్యర్థి లావు కృష్ణదేవరాయలు వాహనాలనూ ధ్వంసం చేశారు.

కాగా గురజాల వైసీపీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి, గన్నవరం వైసీపీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీలపై, స్థానికంగా టీడీపీ కార్యకర్తలు తిరగబడిన దృశ్యాలు సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి. అనంతపురం జిల్లా తాడి పత్రిలోకూడా ఘర్షణలు చెలరేగాయి. టీడీపీ-వైసీపీ అభ్యర్థులిద్దరు ఎదురెదురుగా నిలబడటం, వారి వెనుక అనుచరులు భారీ సంఖ్యలో చేరటంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. వైసీపీ నుంచి హటాత్తుగా ఎదురైన రాళ్ల దాడికి ఎస్పీ వాహనం కూడా దెబ్బతింది.

పల్నాడు కలెక్టర్‌పై కూటమి నేతలు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆయనలో తమకు ఎలాంటి సహకారం కనిపించలేదని విమర్శించారు. ఎక్కువ బలగాలు కావలసి ఉన్నా, ఆ మేరకు రప్పించలేకపోయారని టీడీపీ నేతలు చెప్పారు. అయితే ఎస్పీ మాత్రం సమన్వయంతో వ్యవహరించి, తమ ఫిర్యాదుకు స్పందించారని చెబుతున్నారు. నిజానికి ఉన్న బలగాలను మాచర్లకు పంపించారు. దానితో నరసరావుపేటలో ఘర్షణలు నివారించలేకపోయారు. ఫలితంగా పోలీసులు గాలిలో కాల్పులు జరపాల్సి వచ్చింది.

## ఏబీవీ ఓటూ తీసేశారు!

(మొదటిపేజీ తరువాయి..)

వేధించిన జగన్ సర్కారు.. చివరకు ఆయన ఓటు కూడా తీసేసి, వికృతానందం పొందిన వైనమిది. వినడానికి వింతగానే ఉన్నా ఇది నూరుకునూరు పాళ్లు నిజం. సీనియర్ ఐపిఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు విజయవాడ ఈస్ట్ నియోజకవర్గంలోని పంటకాలువ రోడ్‌లో నివసిస్తున్నారు. ఆ మేరకు ఆయనకు అక్కడ ఓటు కూడా ఉంది. డిసెంబరు వరకూ ఆయన, భార్య ఓట్లు భద్రంగానే ఉన్నాయి. కానీ జనవరిలోనే ఆయన ఓటు మాయమయింది.

తన ఓటు ఎక్కడికీ పోదన్న ధీమాతో.. ఓటు వేసేందుకు పోలింగ్ బూత్‌కు వెళ్లిన భార్యాభర్తలు, 'మీ ఓటు లేదన్న' సమాధానంతో ఖంగుతినాల్సి వచ్చింది. అయితే ఆయన సస్పెండ్ అయినప్పటికీ, ఏబీ కార్యస్థానం విజయవాడనే అన్న విషయం అందరికీ తెలిసిందే. నిజానికి ఏబీవీ స్థానికుడే.

"ఒకవేళ నేను అక్కడ నివసించడం లేదని అధికారులు భావించి ఓటు తొలగించాలనుకుంటే ముందుగా నాకు నోటీసులు ఇవ్వాలి కదా? కనీసం అందులో ఉన్న నా ఫోన్‌నెంబరుకయినా ఫోన్ చేసి మాట్లాడాలి కదా? ఇవేమీ చేయలేదంటే, ఇదంతా కావాలని చేసినదే నని అర్థమవుతుంది. దీనిని నేను తేలిగ్గా విడిచిపెట్టను. నా ఓటు ఎందుకు తొలగించారన్నది తేలుస్తా"నని ఏబీ వ్యాఖ్యానించారు.

ఈ విషయంలో ఏబీ అప్రమత్తంగా ఉండకపోవడమే ఆశ్చర్యం. రాష్ట్ర ఎన్నికల కమిషన్ సీఈఓగా పనిచేసిన, నిమ్మగడ్డ రమేష్ అంతటి అధికారి ఓటునే జగన్ సర్కారు నిర్దాక్షిణ్యంగా తొలగించింది. దానితో ఆయన న్యాయపోరాటం చేసి, తన ఓటును తిరిగి సాధించుకోవలసి వచ్చింది.

అలాంటిది ఐదేళ్లపాటు పోస్టింగ్ ఇవ్వకుండా, ఊస్టింగ్ చేసి, కోర్టు చెప్పినా జీతం కూడా ఇవ్వకుండా వేధిస్తున్న జగన్ సర్కారు.. తన ఓటును మాత్రం ఉంచుతుందని, ఏబీవీ ఆశించడమే అత్యాశ. జగన్ సర్కారు మనస్తత్వం అనుభవంలో బాగా తెలిసి కూడా.. ఆయన ఈగోకు బలైపోయిన తర్వాత కూడా.. తన ఓటును ఉంచారా? లేదా అని, ఏబీవీ తనిఖీ చేసుకోకపోవడం ఆశ్చర్యం!

రాజ్యహింస అని ఒకప్పుడు పోలీసులను, వామపక్ష పార్టీలు విమర్శించేవి. ఇప్పుడు చివరకు పోలీసులే, ప్రభుత్వాన్ని రాజ్యహింస అని విమర్శించే రోజులొచ్చినట్లున్నయన్నది మేధావుల ఉవాచ.

## రాష్ట్రంలో పోలింగ్ ప్రశాంతం

(మొదటిపేజీ తరువాయి..)

ఓటర్ల జాబితాలో ఓటు మిస్సింగ్ అనే ఫిర్యాదులు కూడా రాకపోవడం ఎంతో శుభపరిణామం అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అదిగ సంఖ్యలో యువ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని, రిసెప్షన్ సెంటర్లకు చేసే పోలింగ్ ఈవీఎం లను స్ట్రాంగ్ రూమ్ లలో నిరంతర నిఘా మధ్య సురక్షింతంగా భద్రపర్చడం జరుగుతుందని ఆయన తెలిపారు.

సోమవారం రాష్ట్రంలో జరిగిన ఎన్నికల ముగింపు సందర్భంగా సాయంత్రం తమను కలిసి పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జరిగిన ఎన్నికల సరళిని వివరించారు. ఉదయం 7.00 గంటలకే రాష్ట్రంలోని 46,389 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ప్రశాంతంగా మొదలైందని, ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఉదయం నుండే క్యూలైన్లో పెద్ద ఎత్తున బారులు తీరారన్నారు.

రాష్ట్రంలో నమోదు అయిన పోలింగ్ శాతం గురించి ఆయన మాట్లాడుతూ ఉదయం 9.00 గంటలకు 9.05 శాతం, 11.00 గంటలకు 23.10 శాతం, మద్యాహ్నం 1.00 గంటకు 40.26 శాతం, 3.00 గంటలకు 55.49 శాతం మరియు సాయంత్రం 5.00 గంటలకు 68.04 శాతం నమోదు అయినట్లు ఆయన తెలిపారు. 17సి రిజిష్టరులను పరిశీలించిన తదుపరి తుది పోలింగ్ శాతం ప్రకటించడం జరుగుతుందన్నారు. ఈ సారి యువ ఓటర్లు అదిక సంఖ్యలో తమ ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగిందన్నారు .

పోలింగ్ ప్రారంభంలో 275 బ్యాలెట్ యూనిట్లు, 270 కంట్రోల్ యూనిట్లు, 600 వివిప్యాట్లలో చిన్న చిన్న సమస్యలు తలెత్తగా, వాటిని వెంటనే రెక్టిఫై చేయడం జరిగిందన్నారు. 20 శాతం అదనంగా ఈవీఎం లను రిజర్వులో ఉంచుకోవడం వల్ల ఈవిఎం ల సమస్యలను అన్నింటినీ సులభంగా అదిగమించి పోలింగ్ ప్రారంభించడం జరిగిందన్నారు. అక్కడక్కడా బి.యూ.లు, సి.యూ.లలో కొద్ది పాది సమస్యలు తలెత్తినప్పటికీ, వాటిని వెంటనే సరిదిద్ది పోలింగ్ ను సక్రమంగా నిర్వహించడం జరిగిందన్నారు.

పల్నాడు జిల్లాలకు అదిక సంఖ్యలో సి.ఏ.పి.ఎఫ్. బలగాలను ఇచ్చినప్పటికీ దాదాపు ఎనిమిది పోలింగ్ కేంద్రాల్లో ఈవీఎం లను ద్వంశం చేయడం జరిగిందన్నారు. అయినప్పటికీ ఆయా ఈవిఎంలలోని డాటా చిప్ లలో స్టోర్ అయిఉన్నందున ఎటు వంటి సమస్యలు తలెత్తలేదని, రీపోలింగ్ కు అవకాశం ఉండే పరిస్థితులు ఇప్పటి వరకూ తలెత్తలేదని ఆయన తెలిపారు. మంగళవారం ఉదయం 10.30 గంటల్లోపు రిటర్నింగ్ అధికారి, పరిశీలకుల సమక్షంలో రాజకీయ పార్టీల అభ్యర్థులతో సమావేశం నిర్వహించి, బ్యాలెట్ యూనిట్ లో పోల్ అయిన ఓట్లు మరియు 17ఎ రిజిష్టరులో నమోదైన ఓటర్ల వివరాలను సరిపోల్చుకోవడం జరుగుతుందన్నారు.

ఈ విషయంలో ఏమన్నా తేడాలు ఉంటే, వారి నివేదిక ప్రకారం రీపోల్ విషయాన్ని పరిశీలించడం జరుగుతుందన్నారు. ఈ సారి మెరుగైన ఓటర్ల జాబితాను రూపొందించడం వల్ల ఓటర్ల జాబితా తమ పేరు లేదనే విమర్శలు ఎక్కడా రాలేదన్నారు. సాయంత్రం 6.00 గంటల తదుపరి కూడా దాదాపు 3,500 పోలింగ్ కేంద్రాల్లో 100 నుండి 200 మందికి పైగా క్యూలైన్లో ఉన్నారన్నారు. క్యూలైన్లో ఉన్నవారందికీ వారి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించ బడిందన్నారు.

తమకు అందిన సమాచారం ప్రకారం దాదాపు 12 వేల కేంద్రాల్లో పోలింగ్ ప్రక్రియను పూర్తి చేసుకుని ఎలక్షన్ టీమ్ లు రిసెప్షన్ సెంటర్ కు బయలు దేరాయన్నారు. మిగిన పోలింగ్ బృందాలు అన్నీ రాత్రి 10.00 గంటల్లా పోలింగ్ ప్రక్రియను పూర్తి చేసుకుని రిసెప్షన్ సెంటర్ కు బయలు దేరతాయన్నారు. రిసెప్షన్ సెంటర్ కు చేరిన ఈవీఎమ్ లు అన్నింటినీ రాజకీయ పార్టీల ఏజంట్ల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్‌లో పెట్టి సీల్ చేయడం జరుగుతుందన్నారు. సి.ఏ.పి.ఎఫ్. బలగాలకు ఆ స్ట్రాంగుల భద్రతను అప్ప చెప్పడంతో పాటు 24x7 సీసీ కెమేరాల నిఘాతో పటిష్ట మైన భద్రతను కల్పించడం జరుగుతుందన్నారు. పోటీలోనున్న అభ్యర్థుల తరుపున ఏజంట్లు కూడా స్ట్రాంగ్ రూముల వద్ద 24x7 ఉండేందుకు అవకాశం కల్పించడం జరిగిందన్నారు.

### తెనాలి, మాచర్ల, అనంతపురంలో జరిగిన సంఘటలను

## తీవ్రంగా పరిగణించిన ఈసీ

**గృహనిర్బంధంతో పాటు కేసులు పెట్టాలని ఆదేశం**

**పుంగనూరులో నిందితులను వదిలేసిన ఎస్ఐని సస్పెండ్ చేయాలని ఆదేశం**

**సాయంత్రం 4 - 6 గంటల మధ్య ఎట్టువంటి సంఘటనలు జరిగినా చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరిక**

అమరావతి మే 13,మహానాడు: నేడు రాష్ట్రంలో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల సందర్భంగా పలుచోట్ల పలు దుర్ఘటనలు జరగడాన్ని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారం ముఖేష్ కుమార్ మీనా తీవ్రంగా పరిగణించారు. తెనాలి, మాచర్ల, అనంతపురం లో జరిగిన సంఘటలకు బాధ్యులైన వారిని వెంటనే గృహ నిర్బంధం చేయటంతో పాటు కేసులు పెట్టాలని ఆయా జిల్లాల ఎన్నికల, పోలీస్ యంత్రాం గాలను ఆదేశించారు. పుంగనూరులో జరిగిన సంఘటనలో నిందితులను వదిలేసిన ఎస్ఐ ని వెంటనే సస్పెండ్ చేయాలని ఆదేశించారు. సాయంత్రం 4 - 6 గంటల మధ్య ఎట్టువంటి సంఘటనలు జరిగినా అందుకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.




## వైసీపీ రెక్కలు విరిచేస్తున్న గూండాగిరి

- వైసీపీ రౌడీయిజంపై ఓటర్ల తిరుగుబాటు
- ఓటరుపై దాడి చేసిన వైసీపీ తెనాలి ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్
- అది చాలక ఆ ఓటరుపై వైసీపీ ఎమ్మెల్యే అనుచరుల మూకుమ్మడి దాడి
- గాయాలపాలైన ఓటరును పోలీసుస్టేషన్‌కు తీసుకువెళ్లడంపై ఓటర్ల ఆగ్రహం
- వైసీపీ ఎమ్మెల్యేను గృహనిర్బంధం చేయాలని ఈసీ ఆదేశం
- సోషల్‌మీడియాలో వైసీపీ ఎమ్మెల్యే దాడి దృశ్యాలు వైరల్
- మహిళాఓటర్లపై గుంటూరు ఎంపీ అభ్యర్థి రోశయ్య దుర్భాష
- రోశయ్యపై మహిళల తిరుగుబాటు
- పల్నాడులో మహిళలపై వైసీపీ నేతల గూండాగిరి
- మాచర్లలో ఈవీఎం ధ్వంసం, తాడిప్రతిలో రాళ్లదాడి
- రాష్ట్రంలో అంతటా ఇవే దౌర్జన్యకర దృశ్యాలు
- వైసీపీ గూండారాజ్‌పై ఓటర్ల ఆగ్రహం
- పోలీసులు విఫలమయ్యారన్న ఆరోపణలు
- వైసీపీపై ఆగ్రహాన్ని ఓట్లరూపంలో చూపిస్తున్న వైనం
- తలపట్టుకుంటున్న వైసీపీ నాయకత్వం

( మార్తి సుబ్రహ్మణ్యం)

కాలం కలసిరాకపోతే తాడే పామై కరుస్తుందన్న సామెత పోలింగ్ సమయంలో వైసీపీ విషయంలో అక్షరాలా రుజువవుతోంది. ఇప్పటికే తల్లి, చెల్లి దూరమైన జగన్ పార్టీకి డీజీపీ సహా ఐపిఎస్-ఐఏఎస్‌ల బదిలీ శిరోభారంగా మారింది. తాజాగా తెనాలిలోని ఒక పోలంగ్ బూత్‌లో.. స్వయంగా వైసీపీ ఎమ్మెల్యేలే చెంపమీద కొట్టడం, ఓటర్లలో వైసీపీని ముద్దాయిగా నిలబెట్టినట్టయింది.

పోలింగ్ సమయంలో సంయమనంతో ఉండి, ఓటర్లను అభ్యర్థించడం బదులు.. స్వయంగా ఓటర్లపైనే దాడులకు తెగబడుతున్న వైసీపీ నేతల అరాచకంపై, ఓటర్లు తిరగబడు తున్నారు. మహిళలని కూడా చూడకుండా వారి తలలు పగలకొడుతున్న దృశ్యాలు సోషల్‌మీడియాలో చూస్తున్న ఆంధ్రా ఓటర్లు, పోలింగ్ బూత్‌లలో వైసీపీపై తిరుగుబాటు బావుటా ఎగరువేస్తున్న వైనం, వైసీపీ నాయకత్వాన్ని బెంబే లెత్తిస్తోంది.

క్యూలో రాని తెనాలి వైసీపీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్‌ను ఒక సాధారణ ఓటరు ప్రశ్నించారు. దానితో ఆగ్రహించిన ఎమ్మెల్యే శివకుమార్ సదరు ఓటరు చెంపపై కొట్టారు. దానితో ఒళ్లు మండిన ఆ ఓటరు కూడా ఎమ్మెల్యే చెంపదెబ్బ ఒకటిచ్చారు. అదిచూసిన ఆయన అనుచరులు కూడా ఓటరుపై దాడికి తెగబడి, గాయపరిచారు. ఇదంతా పోలీసుల సమక్షంలోనే జరగడం విశేషం. తీవ్రంగా గాయ పడిన ఓటరును ఆసుపత్రికి తీసుకువెళ్లకుండా, పోలీసు స్టేషన్‌కు తీసుకువెళ్లడంపై ఓటర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ ఘటనను సోషల్‌మీడియా ద్వారా తెలుసుకున్న ఈసీ.. ఎమ్మెల్యే శివకుమార్ చర్యలపై ఆగ్రహం వ్యక్తం చేసింది. పోలింగ్ ముగిసే వరకూ ఆయనను గృహ నిర్బంధంలో ఉంచాలని ఆదేశించింది. అసలు ఎమ్మెల్యే అనుచరులను పోలీసు అధికారి, పోలింగ్‌బూత్‌లోకి ఆయనతోపాటు ఎలా అనుమతించారని ఓటర్లు ప్రశ్నిస్తున్నారు.

ఇక గుంటూరు వైసీపీ ఎంపీ అభ్యర్థి కిలారి రోశయ్య.. ఎస్సీ ఓటర్లపై దురుసుగా ప్రవర్తించడంతో, అక్కడి మహిళలు తిరుగుబాటు చేసిన పరిస్థితి. తక్కెళ్లపాడుకు వచ్చిన రోశయ్యను ఎస్సీ మహిళలు పలు ప్రశ్నలు వేశారు. దానితో ఆగ్రహించిన రోశయ్య వారిపై దాడి చేయాలని తన అనుచరులను ఆదేశించడం, దానితో మహిళలు తిరగబడటం ఉద్రిక్తతకు దారితీసింది.

వైసీపీకి ఒక్కచాన్స్ ఇస్తేనే తమపై దాడి చేస్తుంటే, మళ్లీ రెండోసారి అధికారం ఇస్తే ప్రాణాలు తీస్తారని ఓటర్లు మండి పడుతున్నారు. సాధారణ ఓటరుపై తెనాలి ఎమ్మెల్యే అన్నాబత్తుని దాడితో, రాష్ట్రంలోని ఓటర్లు వైసీపీ రౌడీయిజంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా మహిళలు ఈ ఘటనపై మండిపడుతున్నారు. కాగా పోలింగ్ రోజున జరిగిన ఈ ఘటన, తమ పార్టీ కొంపముంచేదేనని వైసీపీ వర్గాలు బేజారెత్తుతున్నారు. ప్రశాంతతను కోరుకునే ఓటర్లను భయపెట్టాలనుకోవడమే తమ ఎమ్మెల్యే చేసిన తప్పు అని, అది ఇప్పుడు తమ కొంపముంచిందని వైసీపీ నేతలు తలపట్టు కుంటున్నారు.

'పోలింగ్ సమయంలో ఏ మాత్రం వ్యతిరేక సంకేతాలు



వెళ్లినా, అది పార్టీ మొత్తానికి నష్టం కలిగిస్తుంది. ఓటర్లను బుజ్జగించాల్సిన మా ఎమ్మెల్యే శివకుమార్ ఏకంగా ఓట రుపైనే దాడి చేస్తే, క్యూలైన్లలో ఉన్న ఓటర్లు మా పార్టీకి వ్యతిరేకంగా ఓటు వేస్తారన్న జ్ఞానం కూడా, మా ఎమ్మెల్యేకు లేకపోవడంతో దాని మూల్యం ఇప్పుడు మొత్తం పార్టీ చెల్లించు కోవాల్సి వస్తోంద'ని ఒక వైసీపీ ఎమ్మెల్యే వాపోయారు. ఈవిధంగా పోలింగ్ సమయంలో ఒక్క తెనాలిలోనే కాకుండా, రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో వైసీపీ ఓటర్లపై గూండాయిజం చేస్తున్నవీడియోలు, సోషల్‌మీడియాలో హల్‌చల్ చేస్తున్నాయి.

మాచర్లలో వైసీపీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరులు పోలింగ్ బూత్‌ల వద్ద సృష్టించిన దౌర్జన్యకాండతో, పల్నాడు నర్సరావుపేట జిల్లాలో ఓటర్లు వైసీపీపై కారాలు మిరియాలు నూరుతున్నారు. రోడ్లపై కనిపించే వాహనాలన్నీ ధ్వంసం చేస్తున్న దృశ్యాలు, సోషల్‌మీడియాలో రావడంతో ఓటర్లు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈవీఎంలు ధ్వంసం చేసి, పలు చోట్ల ఓట్లు వేయకుండా భయానక వాతావరణం సృష్టించిన వైసీపీ ఆగడాలపై, ఓటర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

మాచర్ల నియోజకవర్గం సమస్యాత్మకమైనదని తెలిసిన ప్పటికీ, అక్కడ ఆమేరకు అదనపు భద్రత కల్పించడంలో పోలీసులు విఫలమయ్యారని ఓటర్లు మండిపడుతున్నారు. దీనిపై మాజీ ఎంపి కనకమేడల రవీంద్రకుమార్, ఈసీకి ఫిర్యాదు చేశారు. 126కి పైగా పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ నిలివేయడంపై, ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే జలీల్‌ఖాన్‌పై, వైసీపీ గూండాలు దాడి చేశారు.

తిరుపతిలో వైసీపీ అభ్యర్థి మోహిత్‌రెడ్డి, ఒక విలేకరి దగ్గర ఫోను గుంజుకుని నేలకేసి కొట్టారు. పల్నాడు జిల్లా ముప్పాళ్ల మండలం మాదల గ్రామంలో, వైసీపీ కార్యకర్తలు పోలింగ్ కేంద్రాలపై మూకదాడులు చేయడంతో ఓటర్లు పరుగులు తీశారు. నరసరావుపేట ఉప్పలపాడులో ట్కావె సీపీ శ్రేణులు టీడీపీ నేతపై దాడిచేశారు.

కాగా రాష్ట్రంలో పోలింగ్ రోజున వైసీపీ చేస్తున్న మూకదాడులు, పోలింగ్ కేంద్రాల వద్ద చేస్తున్న గూండాగిరిపై టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై దృష్టి సారించని ఫలితమే ఈ దాడులని అభివర్ణించారు. అనేక చోట్ల టీడీపీ ఏజెంట్లను, వైసీపీ నేతలు బయటకు పంపిస్తుంటే పోలీసులు ఏం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఇదిలాఉండగా.. తమ పార్టీ నేతల దౌర్జన్యాలు, ఓటర్లపై దాడుల ఘటనలన్నీ సోషల్‌మీడియా ద్వారా ఓటర్లకు చేరడం, వైసీపీ నాయకత్వాన్ని కలవరపరుస్తోంది. పోలింగ్ బూత్‌లకు వెళుతున్న ఓటర్లు, క్యూలైన్లలో ఉండే ఓటర్లకు.. ఇవన్నీ తమ పార్టీపై వ్యతిరేకతను పెంచేవేనని వైసీపీ అగ్రనేతలు అంగీకరిస్తున్నారు.

'ప్రత్యర్థి పార్టీలపై దాడులు చేయడం వేరు. సాధారణ ఓటర్లపై దాడులు చేయడం వేరు.ఇతర పార్టీలపై దాడులు చేస్తే పట్టించుకోరు. కానీ ఓటర్లు నేరుగా తమపైనే దాడులు చేస్తే వారు ఏ పార్టీనీ సహించరు. అంటే మా పార్టీ ఎమ్మెల్యే అన్నాబత్తుని ఈరోజు లక్షమలమంది ఓటర్లతో, పరోక్షంగా వైసీపీకి వ్యతిరేకంగా ఓటేసేలా చేశార'ని ఓ వైసీపీ అగ్రనేత వాపోయారు.

## తెలంగాణలో ఎన్నికలు ప్రశాంతం

(మొదటిపేజీ తరువాయి..)

రాకపోవడం మజ్లిస్, బీజేపీకి మైనస్ పాయింటేనన్నది రాజకీయ పరిశీలకుల విశ్లేషణ.

అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన కొద్దినెలలకే వచ్చిన పార్లమెంటు ఎన్నికల్లో, కాంగ్రెస్-బీజేపీ హోరాహోరీ తలపడ్డాయి. కడపటి వార్తలు అందే సమయానికి తెలంగాణలో 65 శాతం పోలింగ్ జరిగినట్లు తెలుస్తోంది. పట్టణ ప్రాంతాల ఓటర్లు బద్దకించడంతో, మధ్యాహ్నం వరకూ పోలింగ్ బూత్‌లు ఖాళీగా కనిపించాయి. ప్రధానంగా హైదరాబాద్-సికింద్రాబాద్‌లో ఓటర్లు మధ్యాహ్నం వరకూ బయటకు రాలేదు. ఎక్కువగా గ్రామీణ ప్రాంతాల్లోనే ఓటర్లు క్యూలు కట్టారు. ఈ ఎన్నికలు ఉమ్మడి మహబూబ్‌నగర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి, మెదక్‌లో మాజీ సీఎం-బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రతిష్ఠకు సవాలుగా మారాయి.

గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు బాహాటంగా మద్ద తిచ్చిన మజ్లిస్.. ఈ ఎన్నికల్లో మాత్రం జాతీయ కోణంలో కాంగ్రెస్‌కే జైకొట్టింది. కాంగ్రెస్ అభ్యర్థులకే ఓటు వేయమని, ఆ పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసీ పిలుపునిచ్చారు. దానికితోడు కాంగ్రెస్‌కు ఓటు వేసి బీజేపీకి బుద్ధి చెప్పాలంటూ, ముస్లిం మత సంస్థలన్నీ పిలుపునిచ్చాయి. ఆ మేరకు మసీదులో కూడా ఫత్వా జారీ చేయడం, కాంగ్రెస్‌కు కలసి వచ్చే అంశమే. దీనితో ముస్లిం ఓట్లన్నీ గంపగుత్తగా కాంగ్రెస్‌కే పోలయ్యాయి. ఇది బీఆర్ఎస్‌కు శరాఘాతమే.

ఇక రైతులు మరోసారి కాంగ్రెస్‌కు అవకాశం ఇవ్వాలని భావిస్తున్నట్లు కనిపించింది. ప్రధానంగా పంద్రాగస్టులోగా 2 లక్షల రుణమాఫీ హామీ, వారిని కాంగ్రెస్ వైపు నడిపించినట్లు గ్రామాల్లో పోలింగ్ సరళి స్పష్టం చేసింది. కాగా తెలంగాణలో నల్లగొండ కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్‌రెడ్డికి, అత్యధిక మెజారిటీ వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. నల్లగొండలో కాంగ్రెసు గెలుపు ఏకపక్షంగానే కనిపించింది.

ఇక తెలంగాణలో మహిళలే ఎక్కువ సంఖ్యలో పోలింగ్ బూత్‌ల వద్ద కనిపించారు. వారిలో 60శాతం కాంగ్రెస్‌కే ఓటు వేసినట్లు చెబుతున్నారు. కాగా బ్రాహ్మణ-వైశ్య-మార్వాడీ-ఉత్తరాది వర్గాలన్నీ బీజేపీకే జై కొట్టినట్లు కని పిస్తోంది. ప్రధానంగా మధ్య తరగతి వర్గాలు, విద్యావంతులు కూడా బీజేపీ వైపే మొగ్గు చూపారు. ఫలితంగా పోటీ అంతా కాంగ్రెస్-బీజేపీ మధ్యనే కేంద్రీకృతమైనట్లు క నిపించింది. బీజేపీ అభ్యర్థులపై వ్యక్తిగతంగా అసంతృప్తి ఉన్నప్పటికీ, వారంతా జాతీయ కోణంలో మోదీని చూసి ఓటేసిన పరిస్థితి కనిపించింది. బీఆర్ఎస్ మాత్రం మెదక్-వరంగల్ స్థానాల్లో గట్టి పోటీ ఇచ్చింది. ఆ రెండింటిలో ఒక స్థానం గెలిచే అవకాశం కనిపిస్తోంది.

ప్రతి ఎన్నికల్లోనూ ఓటర్లతో కిటకిటలాడే హైదరాబాద్ పోలింగ్ బూత్‌లు, ఈసారి ఓటర్లు లేక వెలవెల పోవడం మజ్లిస్‌ను ఆందోళన పరిచే అంశమే. దానితో చరిత్రలో తొలిసారి మజ్లిస్ కార్యకర్తలు.. పోలింగ్ మధ్యలో ఓటర్ల ఇళ్లకు వెళ్లి, తలుపు కొట్టి మరీ ఓటింగుకు రావాలంటూ అభ్యర్థించడం విశేషమే. అటు హైదరాబాద్ బీజేపీ అభ్యర్థి, ఫైర్‌బ్రాండ్ మాధవీలత తనదున ప్రచారశైలితో, మజ్లిస్ గుండెల్లో రైళ్లు పరిగెత్తించారు. ఆ ప్రచారమే ఆమెకు ప్రత్యేక స్థానం సంపాదించి పెట్టింది.

సహజంగా ఎప్పుడూ హిందువులకు వ్యతిరేకంగా మాట్లాడే మజ్లిస్ బ్రదర్స్‌ను.. చరిత్రలో తొలిసారి గుళ్లకు తీసుకువచ్చి, అర్చన కూడా చేయించిన ఘనత మాధవీలతకే దక్కింది. హైదరాబాద్‌లో ఈసారి సహజ సంప్రదాయానికి భిన్నంగా.. హిందువుల ఓట్లు చీలకుండా, బీజేపీకే గంపగుత్తగా పోలయినట్లు కనిపించింది. కాగా తాజాగా పోలింగ్ సందర్భంగా, ఆమె ముస్లిం మహిళల బురఖా తొలగించారన్న ఆరోపణలతో, ఈసీ ఆదేశాల మేరకు కేసు నమోదు చేశారు.




పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం రెంటచింతల మండలం రెంటాల గ్రామంలో తెలుగుదేశం పార్టీకి చెందిన ఇద్దరు ఏజెంట్లు, మరో ఇద్దరు టీడీపీ కార్యకర్తలపై దాడి చేసి తలలు పగలగొట్టిన వైసీపీ నాయకులు.



జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ మంగళవారం 14, మే 2024




నందిగామ పట్టణం Z. P. H. స్కూల్ నందు తమ ఓటు హక్కు వినియోగించుకున్న శ్రీమతి తంగిరాల సౌమ్య




ఏపీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పులివెందల నియోజకవర్గంలోని భాకరాపురం పోలింగ్ బూత్‌లో కుటుంబ సభ్యులతో కలిసి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు..



అశోక్ నగర్ లోని చైతన్య పాఠశాలలో ఓటు హక్కు వినియోగించుకున్న గద్దె రామ్మోహన్, అనురాధ, రాజేష్




విజయవాడ మధ్య నియోజకవర్గంలోని రైల్వే ఫంక్షన్ హాల్ పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్..



హిందూపురంలో ఓటు హక్కు వినియోగించుకున్న బాలకృష్ణ దంపతులు



విజయవాడలో ఓటుహక్కు వినియోగించుకున్న సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ చదలవాడ నాగరాణి



విజయవాడ మధ్య నియోజకవర్గంలోనిద రైల్వే ఫంక్షన్ హాల్ పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా



వెల్దుర్తి మండలం గొట్టిపాడులో తెలుగుదేశం నాయకుడు రెడ్యా నాయక్‌పై దాడి కారు ధ్వంసం



ఉండవల్లిలో ఓటు వేసిన టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు, భువనేశ్వరి.



ప్రజలే ప్రజాస్వామ్యం బలం, బలగం. మార్పు కావాలని కోరుకోవడం కాదు మార్పు మనతో మొదలుకావాలి. మీ ఓటుతోనే భవిష్యత్తు ముడిపడి ఉంది. అందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని, ఓటు హక్కు వినియోగించుకున్న నారా లోకేష్, నారా బ్రాహ్మణి



గుంటూరు ఎంపీ గల్లా జయదేవ్ తన తనయులు గల్లా అశోక్ మరియు గల్లా సిద్ధార్థతో కలిసి గుంటూరు పట్టణం నందు తన ఓటు నీ వినియోగించుకున్నారు.



నెల్లూరు రూరల్ మండలం అల్లీపురంలో ఓటు హక్కు వినియోగించుకున్న సర్వేపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి



రాజమండ్రి వద్ద ఓటు హక్కును వినియోగించుకున్న అరకు ఎంపీ కొత్తపెల్లి గీత..



ఓటు హక్కు వినియోగించుకున్న విశాఖ నగర పోలీస్ కమిషనర్ రవిశంకర్



రాంనగర్ పోలింగ్ బఓత్‌లో ఓటు వేసినద శ్రీభరత్, తేజశ్విని



ఓటు హక్కు వినియోగించుకున్న బిజెపి జాతీయ కార్యదర్శి, ధర్మవరం అసెంబ్లీ అభ్యర్థి వై సత్య కుమార్



రాజమహేంద్రవరంలో ఓటు హక్కును వినియోగించుకున్న దగ్గుపాటి పురందేశ్వరి, వెంకటేశ్వర రావు

జనం గుండె చప్పుడు

# మహానాడు

5

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ మంగళవారం 14, మే 2024


# కాంగ్రెస్ 100 రోజుల పాలనకు రెఫరెండం

- ఈ ఎన్నికల్లో అసెంబ్లీ కన్నా మించి ఓట్ల శాతం
- దేశంలో మోదీ వ్యతిరేక పవనాలు
- వాషింగ్ మెషిన్‌లో చేరగానే అవినీతి పోయిందా?
- కేసీఆర్ మాటలు కేఏ పాల్‌ను మించాయి
- కొడంగల్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



**కొడంగల్, మహానాడు:** కొడంగల్‌లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం మీడియాతో మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 33.5 శాతం ఓట్లు వచ్చాయి. ఈ ఎన్నికల్లో అంతకు మించి వస్తాయి. ఈ ఎన్నికలు మా వందరోజుల పాలనకు రెఫరెండం. బీజేపీ కూడా ఈ ఎన్నికలు మోదీ పాలనకు రెఫరెండం అని చెబు తోంది. సెప్టెంబర్ 17, 2025తో మోదీ 75 ఏళ్లు నిండుతాయి. ఏజ్ లిమిట్ అమలు చేస్తే ఎవరు ప్రధాని అనేది బీజేపీ తేల్చుకోవాలి. దేశంలో ఇండియా కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయం. మ్యాజిక్ ఫిగర్ రాకపోతే బీజేపీ, ఎన్డీఏకు దేశం లో మద్దతు ఇవ్వడానికి ఎవరూ సిద్ధంగా లేరు. బీజేపీ 336 సీట్లలో మాత్రమే పోటీ చేస్తోంది.. 400 సీట్లు ఎట్లా సాధ్యం? అని ప్రశ్నించారు.

## దేశంలో మోదీ వ్యతిరేక వేవ్..

13 ఏళ్లు సీఎంగా, 10 ఏళ్లు పీఎంగా పనిచేసిన మోదీ మన రాజ్యాంగాన్ని పూర్తిగా అర్థం చేసుకోలేదు. దేశంలో మతపరమైన రిజర్వేషన్లు లేవు. సామాజికంగా వెనుకబడిన వారికి మాత్రమే దేశంలో రిజర్వేషన్లు అమలులో ఉన్నాయి. ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తామని ఏపీలో ఎన్డీఏ కూటమి ఎందుకు చెప్పడం లేదు. దేశ ప్రజలకు మోదీ మాయమాటలు చెబుతున్నారు. ఇండియా కూటమి పేరుతో మేం ప్రజలను ఓట్లు అడుగుతుంటే మోదీ పేరుతో బీజేపీ ఓట్లు అడుగుతోంది. ఎవరు నామ్ దార్.. ఎవరు కామ్ దార్ దీన్ని బట్టి తెలుస్తోంది. ఎవరు అట్టడుగు వర్గాల ప్రజల కోసం పని చేస్తున్నారో చర్చకు సిద్ధం. దేశంలో మోదీ వ్యతిరేక వేవ్ నడుస్తోందన్నారు.

## వాషింగ్ మెషిన్‌లో చేరగానే అవినీతి పోయిందా?

మోదీ రాజ్యాంగానికి వ్యతిరేకంగా మాట్లాడినా చర్యలు లేవు... నవనీత్ కౌర్ 15 సెకన్ల కామెంట్స్‌పై చర్యలు లేవు. బీజేపీ నేతలపై ఎంహెచ్ఏ ఫిర్యాదు చేయదు..కానీ, ఒక వీడియో వైరల్ కేసులో మాపై ఎంహెచ్ఏ రంగంలోకి దిగింది. ఏజెన్సీలను బీజేపీ దుర్వినియోగం చేస్తుందనడానికి ఇది నిదర్శనం. బీజేపీ వాషింగ్ మెషిన్‌లో చేరగానే కొందరు నాయకుల అవినీతి మరకలు తొలగిపోయాయా? కాంగ్రెస్‌కు ఆదాని, అంబానీ డబ్బులు ఇస్తున్నారన్న మోదీని ఒక్కటే అడుగుతున్నా. ఈడీ, సీబీఐ, ఐటీ అధికారులను పంపి ఆదానీ, అంబానీల ఆఫీసులపై, ఇళ్లల్లో సోదాలు నిర్వహించండి. మోదీ ఆరోప ణలు నిజమైతే ఎందుకు వారిపై చర్యలు తీసుకోవడం లేదు. రైతుబంధు ఎలా ఇచ్చా మో.. పంద్రాగస్టు లోగా రైతు రుణమాఫీ చేసి తీరుతాం. రుణమాఫీ అసాధ్యమైన టాస్క్ కాదు. పార్లమెంట్ ఎన్నికలు మా వంద రోజుల పాలనకు రెఫరెండం. రాష్ట్రంలో శాంతిభద్రతలను దెబ్బతీసి పెట్టుబడులు గుజరాత్‌కు తరలించుకుపోవాలని బీజేపీ కుట్ర చేస్తోంది. యూపీ పరిస్థితిని తెలంగాణలో తీసుకురావాలని ప్రయత్నిస్తోంది. కేసీఆర్‌పై నాకు సానుభూతి ఉంది.. మానసిక ఒత్తిడి, నిరాశ, భావోద్వేగంతో ఆయన ప్రకటనలు చేస్తున్నారు. కేసీఆర్ కూడా కేఏ పాల్‌లాగే మాట్లాడుతున్నారని వ్యాఖ్యానించారు.

# రాష్ట్ర వ్యాప్తంగా పోలింగ్‌లో వైసీపీ అరాచకాలు

- అముదాల వలసలో తమ్మినేని సతీమణి రిగ్గింగ్ యత్నం
- నరసరావుపేటలో టీడీపీ అభ్యర్థి కార్ల ధ్వంసం
- విజయవాడ తూర్పులో పోలింగ్‌కు విఘాతం
- దర్శిలో దౌర్జన్యాలు, దాడులు
- తెనాలిలో ఓటరుపై వైసీపీ అభ్యర్థి దాడి
- వై.పాలెంలో పోలింగ్‌కు ఆటంకం
- శ్రీకాకుళం టీడీపీ అభ్యర్థిపై దాడి
- ఎన్నికల ప్రధానాధికారికి దేవినేని ఉమ ఫిర్యాదు

**అమరావతి, మహానాడు:** రాష్ట్రంలో పోలింగ్ సందర్భంగా పలు చోట్ల వైసీపీ నాయకుల దాడులు, దౌర్జన్యాలపై రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముకేష్ కుమార్ మీనాకు మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు ఫిర్యాదు చేశారు. కారకులపై చర్యలు తీసుకోవాలని, ఎన్నికలు సజావుగా జరిపించాలని కోరారు.

## అముదాల వలసలో తమ్మినేని సతీమణి రిగ్గింగ్ యత్నం

ఆముదాలవలసలో తమ్మినేని సీతారాం సతీమణి వాణిశ్రీ బూత్ ఆక్రమణలకు పాల్పడ్డారు. ఆమె తన అనుచరులతో కలిసి ఆమదాలవలసలోని 158, 159 బూత్‌లను ఆక్రమించి ఎన్నికల అక్రమాలకు తెరలేపారు. పోలింగ్ బూత్‌ల నుంచి టీడీపీ సానుభూతిపరులను బయటకు పంపించారు. రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న వారి సతీమ ణి పట్టపగలే ఇలా పోలింగ్ బూత్‌లు ఆక్రమించి రిగ్గింగుకు పాల్పడటం దారుణం. ఆ పోలింగ్ స్టేషన్లకు అదనపు బలగాలు పంపాలి. పోలింగ్ అక్రమాలను వెంటనే నిలుపుదల చేసి శాంతియుత ఎన్నికలకు చర్యలు తీసుకోవాలని కోరారు.

## నరసరావుపేటలో టీడీపీ అభ్యర్థి కార్ల ధ్వంసం

నరసరావుపేట అసెంబ్లీ వైసీపీ అభ్యర్థి గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ఎక్కువమంది అనుచరులు, వాహనాలతో నియోజకవర్గంలో తిరుగు తున్నారు. తాజాగా టీడీపీ ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణ దేవరాయలుకు చెందిన మూడు కార్లను వైసీపీ కార్యకర్తలు ధ్వంసం చేసి టీడీపీ కార్యకర్తలపై దాడులకు పాల్పడ్డారు. సెక్షన్ 144 అమలు చేయడంలో పోలీసులు వైఫ ల్యం చెందారు. చట్ట విరుద్ధ చర్యలకు పాల్పడినందుకు ఆయనపై చర్యలు తీసుకోవాలి. అక్కడ 144 సెక్షన్ సరిగ్గా అమలు అయ్యేలా చూడాలని కోరారు.

## విజయవాడ తూర్పులో పోలింగ్‌కు విఘాతం

విజయవాడ తూర్పు నియోజకవర్గంలో వైసీపీ కార్యకర్తలు పోలింగ్ విఘాతం కలిగిస్తున్నారు. ఆంధ్ర లయోలా కాలేజీ, జియాన్ స్కూలు పోలింగ్ స్టేషన్లలో వైసీపీ కార్యకర్తలు హల్‌చల్ చేస్తూ ఓటర్లను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. పోలీసులు వైకాపా కార్యక ర్తలను అదుపులోకి తీసుకోకపోగా వారి ఆగడాలను అడ్డుకోబోయిన టీడీపీ కార్యకర్త పూర్ణను అరెస్టు చేశారు. దేవినేని అవినాష్ ప్రోద్బలంతో కొంతమంది పోలీసు అధికా రులు వైకాపాకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారు. వెంటనే జోక్యం చేసుకుని అదనపు బలగాలను పంపి వైసీపీ రౌడీ మూకలను నిలువరించాలని విజ్ఞప్తి చేశారు.

## దర్శిలో దౌర్జన్యాలు, దాడులు

బొట్లపాలెం, ఎర్రబోయినపల్లె, తుమ్మపాడు గ్రామాల్లో వైసీపీ నాయకులు దౌర్జన్యాలు చేస్తున్నారు. పోలింగ్ కేంద్రాలను తమ ఆదీనంలోకి తీసుకుని ఓటర్లను బెదిరిస్తున్నారు. ప్రతిపక్ష నేతలు, కార్యకర్తలపై భౌతిక దాడులకు పాల్పడుతున్నా పోలీసులు చోద్యం చూస్తున్నారు. దర్శి నియోజకవర్గానికి అదనపు బలగాలు పంపి



శాంతియుతంగా పోలింగ్ జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## తెనాలిలో ఓటరుపై వైసీపీ అభ్యర్థి దాడి

తెనాలి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నాబత్తుని శివకుమార్ అను చరులతో కలిసి గుంపుగా పోలింగ్ కేంద్రంలోకి వెళ్లడాన్ని ప్రశ్నించిన ఓటరుపై దాడి చేశారు. నన్నే ప్రశ్నిస్తావా అంటూ చేయి చేసుకున్నారు. సెక్షన్ 144 అమలు చేయడంలో పోలీసులు వైఫల్యం చెందారు. ఈ ఘటనను ప్రత్యేక కేసుగా పరిగణించి శివకుమార్, అతని అనుచరులపై కఠిన చర్యలు తీసుకోవాలి. సెక్షన్ 144 అమలు చేసి ఓటర్లకు రక్షణ కల్పించాలి.

## వై.పాలెంలో పోలింగ్‌కు ఆటంకం

యర్రగొండపాలెం నియోజకవర్గం వైసీపీ కార్యకర్తలు శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్నారు. యర్రగొండపాలెం నియోజకవర్గం, సత్తకోడూరు, గంగవరం గ్రామాల్లో హల్‌చల్ చేస్తున్నారు. సత్తకోడూరులో వైసీపీ కార్యకర్తల కారణంగా పోలింగ్ నిలిచి పోయింది. పై పోలింగ్ బూత్‌ల వద్ద పోలీసు బలగాలు తక్కువగా ఉన్నాయి. పరిస్థితిని అదుపుచేయడం కోసం అదనపు పోలీసు బలగాలను పంపాలని కోరారు.

## శ్రీకాకుళం టీడీపీ అభ్యర్థిపై దాడి

శ్రీకాకుళం అసెంబ్లీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గోండు శంకర్ నియోజకవర్గంలోని పోలింగ్ బూత్‌లను సందర్శిస్తుండగా వైసీపీ కార్యకర్తలు దాడికి పాల్పడ్డారు. వైసీపీ గూండాలను అదుపు చేయడంలో పోలీసులు వైఫల్యం చెందారు. దాంతో టీడీపీ అభ్యర్థి రోడ్డుపై బైటాయించి నిరసన తెలియజేయాల్సి వచ్చింది. పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకునేలా ఆదేశించాలి. వివక్షపూరితంగా వ్యవహరించిన పోలీసు అధికారులపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలి. ఇటువంటి ఘటనలు మరలా పునరావృతం కాకుండా అదనపు పోలీసు బలగాలను పంపాలి.

# తూర్పులో హ్యాట్రిక్ కొడతా.. బాబుకు కానుక ఇస్తా..


- విజయవాడ తూర్పు టీడీపీ అభ్యర్థి గద్దె రామ్మోహన్
- పోలింగ్ బూత్‌లో కుటుంబసభ్యులతో ఓటు



**విజయవాడ, మహానాడు:** తూర్పు నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికల్లో పెద్ద మెజార్టీతో గెలిచి నారా చంద్రబాబు నాయుడుకు కానుకగా ఇస్తానని టీడీపీ అభ్యర్థి గద్దె రామ్మోహన్ తెలిపారు. సోమవారం సాయంత్రం గుణదల పెద్ద బోర్డింగ్ స్కూలులో పోలింగ్ సరళిని మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్నతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ తనను అభ్యర్థిగా ప్రకటించిన నాటి నుంచి తన విజయం కోసం అహర్నిశలు కష్టపడి పనిచేసిన కూటమి నాయకులు, కార్యకర్తలు, తూర్పు నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటానని కృతజ్ఞతలు తెలియజేశారు. ఎన్నడూ లేని విధంగా తూర్పు నియోజకవర్గంలో 70 శాతానికి పైగా ఓటు హక్కు వినియో గించుకున్నారని వెల్లడిరచారు. అనంతరం చైతన్య టెక్నో స్కూలులోని 295వ బూత్‌లో గద్దె అనురాధ, కుమారుడు గద్దె రాజేష్‌తో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు.

# దౌర్జన్యాలు, దాడులతో ప్రజాభిప్రాయాన్ని మార్చలేరు

- ఓటింగ్‌ను అడ్డుకునేందుకు వైసీపీ అరాచకాలు
- సిరా చుక్క బదులు రక్తపు చుక్కలు పారిస్తున్నారు
- అల్లర్లపై ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలి
- ప్రజా వ్యతిరేక ప్రభుత్వంపై ఓటెత్తిన ప్రజలు
- కార్యకర్తలు, ఓటర్ల సంయమనం అభినందనీయం
- టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు



**అమరావతి, మహానాడు:** మండుటెండలను కూడా లెక్కచేయకుండా తెల్లవారుజాము నుండే ఓటింగులో పాల్గొనేం దుకు పెద్ద ఎత్తున క్యూలైన్‌లో నిలబడి ఓటు హక్కు వినియోగించుకోవడం ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతకు అద్దం పడుతుందని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల సందర్భంగా వైసీపీ అల్లర్లు, అరాచకాలపై ఆయన స్పం దించారు. కొన్నిచోట్ల వైసీపీ నేతలు అడ్డంకులు సృష్టించినా లెక్కచేయకుండా ప్రజలు నిర్భయంగా ఓటింగ్‌లో పాల్గొంటున్నారు. ప్రజా స్పందనను చూసి ఓటమి భయంతో మాచర్ల, రైల్వేకోడూరు, పుంగనూరు వంటి చోట్ల దాడులకు పాల్పడ్డారు. వేలిపై సిరా చుక్క పడాల్సిన చోట రక్తపు చుక్కలు పడేలా చేస్తున్న వైసీపీ నేతలపై ఎన్నికల కమిషన్ తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## తెనాలి వైసీపీ అభ్యర్థి దాడి దుర్మార్గం

క్యూలైన్‌లో రమ్మని చెప్పినందుకు తెనాలిలో ఓటరుపై వైసీపీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ దాడి చేయడం దుర్మార్గం. దాడులు, దౌర్జన్యాలతో ప్రజాభిప్రాయాన్ని మార్చ లేరు. వైసీపీ నేతలు ఇటువంటి కుట్రలు చేస్తారనే ఉద్దేశంతోనే ప్రజలంతా ఉదయాన్నే ఓటు హక్కు వినియోగించుకోవాలని నేను పిలుపునిచ్చాను. శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకు వైసీపీ వ్యతిరేక పవనాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఓటమి ఖాయమని నిర్ధారణ కావడంతో ఎక్కడికక్కడ అల్లర్లకు తెగబడుతున్నారు. ఐదేళ్ల దౌర్జన్యకాండను ఎన్నికల వేళ కూడా కొనసాగిస్తూ దాడులకు, హత్యలకు పాల్పడడం వైసీపీ నేతలు ముందస్తుగా ఓటమి ఒప్పుకోవడమేనని వ్యాఖ్యానించారు.

## మహిళలపైకి కిలారు రోశయ్య సిగ్గుచేటు

పోలింగ్ కేంద్రాల్లో గొడవలకు దిగుతూ కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నా విజ్ఞులైన ఓటర్లు సంయమనంతో వ్యవహరిస్తుండడం అభినందనీయం. పుంగనూరు, మాచర్ల, రైల్వేకోడూరు, మైదుకూరు, ఆముదాలవలస, తాడికొండలో ఎన్డీయే కూటమి ఏజెంట్లపై దాడులకు పాల్పడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా. తక్కెళ్లపాడు పోలింగ్ స్టేషన్ వద్ద ఎస్సీ మహిళలపైకి ఎంపీ అభ్యర్థి కిలారు రోశయ్య కారుతో దూసుకురావడం దుర్మార్గం.

ఈ ఘటనల్లో బాధ్యులపై ఎన్నికల కమిషన్ తక్షణమే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నా. పోలింగ్ ప్రారంభమైనప్పటికీ జగన్ రెడ్డి పేరుతో ఇంకా ఓటర్లకు ఐవీఆర్ఎస్ కాల్స్ వస్తున్నట్లు పలు చోట్ల నుంచి ఫిర్యాదులు అందాయి. ఎన్నికల కోడ్ ఉల్లంఘించి వస్తున్న కాల్స్‌పై కూడా ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలి.

## వై.పాలెం, నరసరావుపేట, ఆముదాలవలస ఘటనపై సీరియస్

యర్రగొండపాలెంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్న వైసీపీ నేతలపై, నరసరా వుపేటలో ఎంపీ అభ్యర్థి కృష్ణదేవరాయలు, మాచర్ల అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి వాహనాలపై దాడి చేసిన వారిపై, తాడిపత్రిలో ఓటర్లను భయభ్రాంతులకు గురిచేస్తున్న పెద్దారెడ్డిపై, ఆయన కుమారుడిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. ఆముదాలవలసలో తమ్మినేని సీతారాం సతీమణి రిగ్గింగ్‌కు పాల్పడటం అత్యంత హేయమన్నారు. పోలింగు ప్రక్రియకు అంతరాయం కలిగిస్తూ ఓటుహక్కును హరిస్తున్న వారిపై కేంద్ర, రాష్ట్ర ఎన్నిక ల కమిషన్‌లు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలని, శాంతియుతంగా ఎన్నికలు జరిగేందుకు ప్రజలంతా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. వైసీపీ నేతల కుట్రలపై టీడీపీ శ్రేణులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# నాగబాబు ట్వీట్ అల్లు అర్జున్ మీదేనా?

- పవన్ ప్రచారానికి రాని అల్లు అర్జున్
- పవన్ కోసం పిఠాపురం వెళ్లిన రాంచరణ్
- వైసీపీ అభ్యర్థికి ప్రచారానికి వెళ్లిన అల్లు
- పవన్ వ్యక్తిగత జీవితంపై వైసీపీ దుష్ప్రచారం
- అయినా ఆ పార్టీకే అల్లు అర్జున్ ప్రచారం

(మార్తి సుబ్రహ్మణ్యం)




జనసేనాధిపతి పవన్ కల్యాణ్ అన్నయ్య, ఆ పార్టీ జనరల్ సెక్రటరీ నాగబాబు ఓ ఆసక్తికర ట్వీట్ చేశారు. 'మాతో ఉంటూ ప్రత్యర్థులకి పని చేసేవాడు మావాడైన పరాయివాడే. మాతో నిలబడేవాడు పరాయివాడైనా మావాడే' అని ట్వీట్ చేయడం కొత్త చర్చకు తెరలేపింది. దీనిపై రకరకాల ఊహాగానాలు సాగుతున్నాయి.

ఇటీవల మెగా హీరో అల్లు అర్జున్ నంద్యాలలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రవిచంద్రారెడ్డి ఇంటికెళ్లి మద్దతిచ్చిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించినందుకు ఆయనపై ఈసీ కేసు కూడా పెట్టిన విషయం తెలిసిందే. దీంతో బన్నీని ఉద్దేశించే ఈ ట్వీట్ చేశారనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. అయితే పిఠాపురంలో పోటీచే స్తున్న జనసేనాధిపతి, తన మామ పవన్ కల్యాణ్‌కు మద్దతునివ్వని అల్లు అర్జున్.. వైసీపీలోని తన మిత్రుడి గెలుపుకోసం ప్రచారం చేయడంపై పవన్ ఫ్యాన్స్ ఫైరయ్యారు. ఇప్పటికే చిరంజీవి కొడుకు రాంచరణ్‌తేజ, సోదరి కొడుకు సాయిధరమ్‌తేజ పిఠా పురంలో, బాబాయ్ గెలుపు కోసం ప్రచారం చేశారు. సాయి ధరమ్ తేజపైనయితే వైసీపీ కార్యకర్తలు ఖాళీ బీరు సీసాలు విసిరేశారు.

సినిమా పరిశ్రమలో పవన్‌కు ఏమీకాని చాలామంది నటులు వచ్చి, పవన్‌కు సంఘీభావం ప్రకటించారు. చిరంజీవి కూడా తమ్ముడిని గెలిపించాలని కోరారు. ఆయన ప్రచారానికి రాలేకపోయినా సతీమణి వచ్చి, మరిదిని ఆశీ ర్వదించారు. అయితే కుటుంబంలోని అల్లు అర్జున్ మాత్రం, పవన్‌కు ప్రచారం చేయాల్సిందిపోయి.. ఆయన వ్యక్తిగత జీవితంపై విమర్శలు చేస్తున్న, జగన్ పార్టీకి ప్రచారం చేయడం ఏమిటని, పవన్ ఫాన్సు కారాలు మిరియాలు నూరుతున్నారు. నాగబాబు కూడా, బహుశా పవన్ అభిమానుల ఆగ్రహజ్వాల చల్లార్చేందుకే ఈ ట్వీట్ చేసినట్లు కనిపిస్తోంది.

# ఎన్డీయే కూటమికి రాష్ట్రంలో భారీ విజయం తథ్యం

- ఆంధ్రప్రదేశ్ ఓటర్లు మార్పు దిశగా స్పష్టమైన తీర్పునిచ్చారు
- దేశానికి మరోమారు మోదీ పాలన అవసరం
- వారణాసిలో విలేకరులతో మాట్లాడిన జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్

**మంగళగిరి, మహానాడు:** ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన ఎన్నికల్లో ఎన్డీయే కూటమి విజయం సాధించడం తథ్యమని ఓటర్ల తీర్పు స్పష్టంగా ఇచ్చారు. భారీ మెజార్టీతో ఎన్డీయే కూటమి రాష్ట్రంలో గెలవబోతోందని, ఓటర్లు మార్పు దిశగా స్పష్టమైన తీర్పును ఇచ్చార'ని జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చెప్పారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రజలకు సుపరిపాలన అందించేలా పాలన రాబోతోందన్నారు. వారణాశి లోక్‌సభ నియోజకవర్గానికి మంగళవారం నామినేషన్ దాఖలు చేయనున్న ప్రధాని నరేంద్ర మోదీకి శుభాకాంక్షలు తెలిపేందుకు, ఆయనకు మద్దతుగా పవన్ కళ్యాణ్ సతీసమేతంగా సోమవారం సాయంత్రం వారణాసి చేరుకున్నారు.

ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ విలేకరులతో మాట్లాడుతూ "ప్రధానిమోదీ పై అపార గౌరవంతో ఆయన ముచ్చటగా మూడోసారి ప్రధాని కావాలనే సంకల్పంతో ఆయనకు మద్దతు తెలియజేసేందుకు వచ్చాను. మోదీ పాలనలో దేశం అన్ని రంగాల్లోనూ దూసుకువెళ్తోంది. దేశ అభ్యున్నతికి ఈ కీలక సమయంలో దేశ ప్రజలంతా తోడుగా ఉంటారని భావిస్తున్నాను. రాష్ట్రంలోనూ ఎన్డీయే కూటమి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పురోగమనానికి తగిన విధంగా పని చేస్తుంది. ప్రజాపాలనతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో విజేతగా నిలుపుతాం" అన్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 14, మే 2024



## టీవీ 5 రిపోర్టర్‌పై వైసీపీ శ్రేణుల దాడి

- తీవ్రగాయాలు..ఆసుపత్రికి తరలింపు
- పల్నాడు జిల్లాలో ఘటన

గురజాల, మహానాడు:
పల్నాడు జిల్లా మాచవరం మండలంలో ఎన్నికల వేళ వైసీపీ శ్రేణులు రెచ్చిపోయారు. సోమవారం ఉదయం ఓటు వేసి వెళుతున్న టీవీ 5 రిపోర్టర్ రవీంద్రపై దాడికి పాల్పడ్డారు. రవీంద్ర తన భార్యతో కలిసి ఓటు వేసి వెళు తుండగా ముసుగులు వేసుకుని వచ్చిన వైసీపీ కార్యకర్తలు ఒక్కసారిగా దాడి చేసి గాయపరిచారు. ఆయనకు తీవ్రగాయాలు కావడంతో చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

## కర్రలు, రాడ్లతో అంబటి రాంబాబు అల్లుడి దౌర్జన్యం

- పోలింగ్ బూత్ దగ్గర టీడీపీ శ్రేణులపై బూతులు
- నా కొడుకులను తన్ని తరిమేయాలని పోలీసులకు హుకుం
- తరిమికొట్టిన టీడీపీ శ్రేణులు..ఊరి నుంచి పరార్

సత్తెనపల్లి, మహానాడు:
సత్తెనపల్లి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి రాంబాబు అల్లుడు ఉపేష్ చౌదరి ముప్పాళ్ల మండలం నార్నెపాడు గ్రామంలో సోమవారం పోలింగ్ సందర్భంగా హల్‌చల్ చేశాడు. పోలింగ్ బూత్ దగ్గర టీడీపీ నాయకులు, కార్యకర్తలపై రెచ్చిపోయాడు. నా కొడకల్లారా ఎవర్రా మీరు? ఇక్కడ మీ ఫోజులు ఏంటి అంటూ దౌర్జన్యం చేయబోయాడు. పోలీసు లను పిలిచి ఈ నా కొడుకులందరినీ తరిమేయాలంటూ హుకుం జారీ చేశాడు. దీంతో తెలుగు తమ్ముళ్లు తిరగబడ్డారు. మా ఊరికి వచ్చి నీ పెత్తనం ఏంటి? మాపై నీ దౌర్జన్యం ఏంటంటూ నిలదీశారు. దీంతో ఆయన కారులో నుంచి కర్రలు, రాడ్లను వైకాపా నాయ కులు బయటకు తీసి టీడీపీ శ్రేణులపై దాడి చేసేందుకు ప్రయత్నించారు. ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. టీడీపీ నాయకులు, కార్యకర్తలు అప్రమత్తమై తిరగబ డ్డారు. దీంతో వైసీపీ నాయకులు, అంబటి అల్లుడు ఊరి నుంచి పరారయ్యారు.

## రాష్ట్రంలో 12 చోట్ల ఈవీఎంల ధ్వంసం

- అక్కడ మళ్లీ మార్చి పోలింగ్ ప్రారంభించాం
- రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముకేష్‌కుమార్ మీనా


అమరావతి:
సమస్యలు వచ్చిన చోట ఈవీఎంలను వెంటనే మార్చేశామని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముకేష్‌కుమార్ మీనా వెల్లడిరచారు. ఓటర్ల నమోదు ముందుగా చేపట్ట డంతో పెద్ద సంఖ్యలో పోలింగ్ నమోద్కెందని చెప్పిన ఆయన కొన్ని చోట్ల ఘర్షణలు జరిగినా కట్టడి చేసినట్లు తెలిపారు. పల్నాడులో 12 చోట్ల ఘర్షణలు జరగ్గా ఒక చోట ఈవీఎంను ధ్వంసం చేశారు. ఈవీఎంలోని చిప్‌లో డేటా భద్రంగా ఉంది. దాంతో ఈవీఎంను మార్చి మళ్లీ పోలింగ్ ప్రారంభించినట్లు తెలిపారు. అన్నమయ్య జిల్లాలో కూడా ఇలాంటి ఘటనలే జరిగాయని, 11 చోట్ల ఈవీఎంలను ధ్వంసం చేయగా మిషన్లు మార్చి పోలింగ్ పునరుద్ధరించినట్లు వివరణ ఇచ్చారు.




## షేక్‌పేట్‌లో ఓట్ల గల్లంతుపై ఆందోళన

- జిల్లా ఎన్నికల అధికారికి ఓటర్ల ఫిర్యాదు
- పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన కిషన్‌రెడ్డి

హైదరాబాద్, మహానాడు:
షేక్ పేట్‌లో ఓట్లు గల్లంత్కెన పోలింగ్ కేంద్రాన్ని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పరిశీలించారు. షేక్ పేట్ డివిజన్‌లో దాదాపు 3 వేల ఓట్లను డిలీట్ చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లోనే వారంతా ఓటు వేశారు. అయితే ఇప్పుడు తొలగించారని చెబుతున్నారు. బీజేపీకి వ్యతిరే కంగా అధికారులు ఒక వర్గానికి చెందిన వారి ఓట్లను మాత్రమే తొలగించారని ఆరోపి స్తున్నారు. వారం కిందట ఓటరు స్లిప్పులను పంచారు. ఇప్పుడు జాబితాలో పేరు లేదం టూ వెనక్కి పంపారని తెలిపారు. అధికారులు కావాలనే ఓట్లను తొలగించారని, దీనిపై ఇప్పటికే జిల్లా ఎన్నికల అధికారికి



ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. కేంద్ర ఎన్నికల సంఘానికి కూడా ఫిర్యాదు చేయనున్నామని వివరించారు.

## బీఆర్‌ఎస్ ఎక్కువ సీట్లు సాధించబోతోంది

- ఏపీలో జగన్‌కు మంచి ఫలితాలు
- కరెంట్ కోతలపై కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు
- మోదీ రాజ ధర్మం లేదు..అంతా వివక్షే
- మాజీ మంత్రి కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్, మహానాడు:
నందినగర్‌లోని జీహెచ్‌ఎంసీ కమ్యూనిటీ హాలులో మాజీ మంత్రి కేటీఆర్ తన కుటుంబంతో ఓటు హక్కు వినియోగించు కున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో ఇంతకంటే అనేక సవాళ్లతో కూడుకున్న ఎన్నికలలో విజయం సాధిం చామని, అప్పటి కన్నా సీట్లు ఎక్కువ సాధిస్తామన్న నమ్మకం ఉందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఎన్నికలపై తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. జగన్మోహన్ రెడ్డి నాకు సోదరుడి లాంటి వాడు. ఈ ఎన్నికల్లో ఆయన మంచి ఫలితాలు సాధిస్తారన్న నమ్మకం ఉందని వ్యాఖ్యా నించారు. పోలింగ్ స్టేషన్లలో కరెంటు పోకుండా జనరేటర్లు పెట్టి ముగ్గురు అధికారులతో తెలంగాణ ప్రభుత్వం




కష్టపడుతుంది. ఆరు గ్యారంటీలలో ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం ఒక గ్యారంటీని సగం సగం అమలు చేసింది. ఇప్పటికైనా ఆయన ముఖ్యమంత్రి అని గుర్తించుకోవాలి. కరెంటు కోతలు, నీటి కొరత, సమస్యలపై దృష్టిపెట్టాలి. నరేంద్ర మోడీ శ్రీరామచంద్ర ప్రభువుకు చెప్పినట్టు రాజు ధర్మాన్ని పాటించాలి. అన్ని రాష్ట్రాల మధ్యన ఎలాంటి వివక్ష లేకుండా నిధులను కేటాయించడం లేదా ప్రాజె క్టులు కేటాయించడం చేయలేదు. భారతదేశం మొత్తం ప్రజలు మార్పు కోరుకుంటున్నారు. పదేళ్లుగా మోదీ ప్రజలను మోసం చేస్తుంటే.. వందరోజుల నుంచి ఇక్కడ రేవంత్ రెడ్డి మోసం చేస్తున్నా రు. ఈరోజు కరెంటు కోతలపై కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు ఇచ్చినట్టుగా ఉంది. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ఇన్వర్టర్లు, జనరేటర్లు, క్యాండిల్స్, పవర్ బ్యాంకులు, చార్జింగ్ ల్కెట్, ఇవే కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలని ఎద్దేవా చేశారు. తెలంగాణ తెచ్చిన నాయ కుడు కేసీఆర్. తెలంగాణ కోసం తెలంగాణ భవిష్యత్తు కోసం నేను ఓటు వేశాను అని స్పష్టం చేశారు.

## సత్తెనపల్లిలో రౌడీ మూకలతో అంబటి హల్‌చల్



- ఓటింగ్ శాతాన్ని తగ్గించేందుకు వైసీపీ కుట్ర
- గుంటూరు జిల్లా జనసేన ప్రధాన కార్యదర్శి కొమ్మిశెట్టి

సత్తెనపలి, మహానాడు:
సత్తెనపల్లిలో భారీ తేడాతో ఓడిపోతున్నానని తెలుసుకున్న అంబటి రాంబాబు రౌడీ మూకలను వెంటేసుకుని నియోజక వర్గం మొత్తం హల్‌చల్ చేస్తున్నాడని గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మిశెట్టి వెంకట సాంబశివరావు ధ్వజమెత్తారు. ఎక్కడికక్కడ అల్లర్లు సృష్టించి ఓటర్లలో భయభ్రాంతులకు గురిచేసి ఓటింగ్ శాతాన్ని తగ్గించాలన్న కుట్ర జరుగుతుం దన్నారు. ఎక్కడ ఏ సమస్య ఉన్నా వెంటనే కూటమి నాయ కులు, అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఓటింగ్ శాతం 80 శాతం దాటు తుందన్న సమాచారంతో వైసీపీ మూకలు రెచ్చిపోయారన్నారు. అధికారులు తక్షణమే వాటిని నివారించి సజావుగా ఎన్నికలు జరిగేలా సహకరించాలని కోరారు.



## పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన చదలవాడ

నరసరావుపేట, మహానాడు:
నరసరావుపేటలో ఎన్జీవో హోమ్‌లో ఎన్నికల కేంద్రాన్ని సోమవారం నరసరావుపేట టీడీపీ అభ్యర్థి చదలవాడ అరవిందబాబు పరిశీలించారు. అనంతరం కుటుంబసభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు.

ప్రజలందరూ విజ్ఞతతో ఓటువేసి మంచి నాయకుడిని ఎన్నుకోవాలని కోరారు. అరాచక పాలనకు చరమగీతం పాడాలంటే ప్రజలందరూ కూటమిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.



## దర్శిలో వైసీపీ అరాచకాలపై దేవినేని ఉమ లేఖ

అమరావతి, మహానాడు:
దర్శి నియోజకవర్గంలో వైసీపీ నాయకుల దౌర్జన్యాలపై రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు లేఖ రాశారు. బొట్లపాలెం, ఎర్రబోయినపల్లె, తుమ్మపాడు గ్రామాల్లో వైసీపీ నాయకులు దౌర్జన్యాలు చేస్తు న్నారని పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాలను తమ ఆదీనంలోకి తీసుకుని ఓటర్లను బెదిరిస్తున్నారని తెలిపారు. ప్రతిపక్ష నేతలు, కార్యకర్తలపై భౌతిక దాడులకు పాల్పడుతున్నా పోలీసులు చోద్యం చూస్తున్నారని ఫిర్యాదు చేశారు. దర్శి నియోజకవర్గానికి అదనపు బలగాలు పంపి శాంతియుతంగా పోలింగ్ జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.







## ఓటేసిన డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క

మధిర, మహానాడు:
మధిరలోని సుందరయ్యనగర్ ప్రాథమిక పాఠశాలలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఓటు హక్కును వినియోగించు కున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ పౌరులకు రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతిఒక్కరూ విని యోగించుకుని ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని తెచ్చుకోవడం మన బాధ్యత అని తెలిపారు.

ఓటు హక్కును వినియో గించుకునే అవకాశం కోల్పోతే ప్రజాస్వామ్య పునాదులను, లౌకికవాదాన్ని కోల్పోయే ప్రమాదం ఉందన్నారు.

ప్రతి పౌరుడు ఓటు హక్కును వినియోగించుకుని దేశ ప్రజాస్వా మ్యాన్ని, రాజ్యాంగాన్ని, మన సంపద, వనరులు, వ్యవస్థలు, ఆస్తులను కాపాడుకునేందు కు ఓటు హక్కును ఒక ఆయుధంగా వాడుకోవాలని పిలుపునిచ్చారు.

## బీజేపీ ఎంపీ అభ్యర్థి మాధవిలతపై కేసు నమోదు

- ముస్లిం మహిళా ఓటర్ల తనిఖీపై ఈసీ ఆగ్రహం
- ఇది సమస్య కాదు...భయం ఎందుకు?
- అభ్యర్థులకు ఐడీ వెరిఫికేషన్ హక్కు ఉందని వివరణ
- తప్పేమి కాదని వివరణ

హైదరాబాద్:
నాలుగో విడత లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా హైదరాబాద్ బీజేపీ అభ్యర్థి మాధవిలత తన నియోజకవర్గం అజాంపూర్ పోలింగ్ బూత్ నెంబర్ 122లో ఓటింగ్ సరళని పరిశీలించారు. బూత్‌లో కూర్చున్న ముస్లిం ఓటర్ల బురఖాలను తొలగించమని కోరి ఓటర్ ఐడీలను తనిఖీ చేశారు. దీనిపై ఫిర్యాదులు రావడంతో ఎన్నికల సంఘం ఆగ్రహం వ్యక్తం చేసింది. కేసు నమోదు చేయాలని ఆదేశించడంతో కేసు నమోద్కెంది. తనపై వచ్చిన విమర్శలపై ఆమె స్పందించారు. ఐడెంటిటీ వెరిఫికేషన్ కోసం బురఖాలు తొలగించాలని మహిళలను కోరానని, అందులో తప్పేమీలేదని మాధవిలత వివరణ ఇచ్చారు. నేను అభ్యర్థిని...చట్టం ప్రకారం ఫేస్ మాస్కులు లేకుండా ఐడీ కార్డుల వెరిఫికేషన్ చేసే హక్కు అభ్యర్థులకు ఉంటుంది. నేనూ మహిళనే..గౌరవం ఉంది. ఐడీ కార్డుల వెరిఫికేషన్‌కు వారిని అభ్యర్థించాను. ఎవరైనా దీనిని ఒక సమస్యగా చూస్తే వారు భయపడుతున్నట్టుగానే అర్థం చేసుకోవాల్సి ఉంటుం దని తెలిపారు. దీనికి ముందు తన నియోజకవర్గంలోని ఓటర్ల జాబితాలో తేడాలు ఉన్నట్టు మాధవిలత ఆరోపించారు. పోలీసు సిబ్బంది చురుకుగా లేరని చెప్పారు. ఎవరినీ తనిఖీలు చేయడం లేదన్నారు. ఇక్కడకు వచ్చిన సీనియర్ సిటిజన్ల పేర్లు ఓటరు లిస్టులో లేవని చెప్పారు. వీరిలో కొందరు గోషామహల్‌లో ఉంటున్నారని, కానీ వాళ్ల పేర్లు రంగారెడ్డి లిస్ట్‌లో ఉన్నాయని చెప్పారు.



7

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 14, మే 2024



## తెలంగాణలో బీజేపీకి సంపూర్ణ మద్దతు

- వచ్చే ఫలితాల్లో సరికొత్త శక్తిగా అవతరణ
- సికింద్రాబాద్‌లో విజయం నాదే
- రేవంత్ స్థాయి తెలుసుకుని మాట్లాడాలి
- మజ్లిస్ కార్యకర్తల్లా కాంగ్రెస్ శ్రేణులు
- బీఆర్ఎస్, కాంగ్రెస్ వైఫల్యాలపై కార్యక్రమాలు
- తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి

హైదరాబాద్, మహానాడు:
బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి సోమవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. ఎన్నికలు ప్రశాంతంగా ముగియడం సంతోషంగా ఉంది. ఓట్లేసిన తెలంగాణ ప్రజానీకానికి కృతజ్ఞతలు. 65 శాతానికి మించి పోలింగ్ శాతం జరిగే అవకాశాలు ఉన్నాయి. 2019 ఎన్నికల కంటే అత్యధికంగా పోలింగ్ శాతం పెరిగింది. గ్రామీణ ప్రజల నుంచి సంపూర్ణ మద్దతు బీజేపీకి లభించింది. పట్టణ ప్రాంతాల్లో పోలింగ్ శాతం తగ్గినా మద్దతు మాకే ఉందని అనుకుంటున్నాం. కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు రెచ్చగొట్టినా మా కార్యకర్తలు సంయమనం పాటించా రు. రాజకీయ ప్రత్యర్థులే తప్ప మాకు శత్రువులు లేరు. డబుల్ డిజిట్ స్థానాలతో తెలం గాణలో బీజేపీ ఒక కొత్త శక్తిగా నిలవబోతోంది. పసుపు బోర్డు, సమ్మక్క సారక్క యూనివర్సిటీ, కృష్ణా బోర్డు వంటి హామీలను అధికారంలోకి రాగానే అమలు చేస్తాం. బీఆర్ఎస్ వైఫల్యాలు, కాంగ్రెస్ గ్యారంటీలపై రెండంచల కార్యక్రమాలకు సిద్ధమవుతాం. రేవంత్ మిడిమిడి జ్ఞానంతో మాట్లాడుతున్నారు.

రేవంత్ మాటలను ప్రజలే కాదు..వారి పార్టీ నాయకులే పట్టించు కోలేదు. ఎవరి స్థాయి ఏంటో తెలుసుకుని మాట్లాడితే బావుం టుంది. ఎవరు ఏంటనేది జూన్ 4న తెలుస్తుంది. సికింద్రాబాద్‌లో తప్పకుండా గెలుస్తు న్నా. అక్కడక్కడా అధికారులు కొంతమందితో కుమ్మక్కై ఓటర్లను ఇబ్బందులకు గురి చేశా రు. అర్బన్ ఏరియాలో ఉన్న ఓటర్ లిస్టును పూర్తిస్థాయిలో సంస్కరించాల్సిన అవసరం ఉంది. కాంగ్రెస్ పార్టీ పూర్తిగా దిగజారిపోయింది. రాహుల్ గాంధీ ప్రదాని అయ్యే అవకాశాలు లేవు. కాబట్టి పెళ్లి చేసుకుందామని డిసైడ్ అయ్యారు.

పెళ్లి చేసుకోవడం తప్పు కాదు. ఆయన ఉన్నంతవరకు బీజేపీకి ఢోకా లేదు. ఏడు అసెంబ్లీలలో పర్యటించి నప్పుడు మజ్లిస్ పార్టీకి కాంగ్రెస్ పూర్తిస్థాయిలో సహకరించింది. కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ల్లా వ్యవహరించకుండా మజ్లిస్ కార్యకర్తల్లా వ్యవహరించారు.

## పోలింగ్ బూత్‌లో వాలంటీర్

- అధికారులతో మంతనాలు
- నిబంధనలు బేఖాతరు

గిద్దలూరు, మహానాడు: ప్రకాశం జిల్లా గిద్దలూరు నియోజకవర్గం కంభం మండల ఎంపీడీవో కార్యాలయం వద్ద బూత్‌లు 37, 39 దగ్గర ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా కందులాపురం సచివా లయం 3లో పనిచేస్తున్న ఓ వాలంటిర్ దర్శనమిచ్చాడు. అధికారులతో మంతనాలు చేస్తూ కనిపించడంతో విమర్శలు వ్యక్తమవుతు న్నారు. 100 మీటర్ల పరిధిలో రాకూడదు అన్న నిబంధనలు ఉన్నా అధికారులు మాత్రం మౌనంగా ఉన్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేసేందుకు అక్కడ ఉన్నాడని ఓటర్లు అంటున్నారు.

## కరీంనగర్‌లో కమల వికాసం ఖాయం

- తెలంగాణలో మెజార్టీ సీట్లు తథ్యం
- రేవంత్ తమ విజయాన్ని ధ్రువీకరించారు
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్

కరీంనగర్, మహానాడు:
కరీంనగర్‌లో కమల వికాసం ఖాయమని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ బీజేపీ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ ధీమా వ్యక్తం చేశారు. బంపర్ మెజారిటీతో విజ యం ఖాయమని తెలిపారు. ఓటేసిన ప్రతిఒక్కరికీ ధన్య వాదాలు చెప్పారు. తెలంగాణలో మెజారిటీ సీట్లు తథ్యమని, బీజేపీ గెలుపును సీఎం రేవంత్‌రెడ్డే ధ్రువీకరించారని వ్యాఖ్యానించారు. ఓటమి ఖాయమనే టెన్షన్ సీఎం ముఖంలో స్పష్టంగా కనిపించింది. ఆ కోపంతోనే ఎన్నికల కోడ్‌ను ఉల్లం ఘించి మాట్లాడారని మండిపడ్డారు. రాజకీయాలను పక్కన




పెట్టి ప్రజా సమస్యలపై రేవం త్ రెడ్డి ప్రభుత్వం దృష్టిపెట్టాలని కోరారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారంటీ లను అమలుచేయాలని కోరారు. లేనిపక్షంలో అమలయ్యే దాకా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని తెలిపారు.

## పోలింగ్ బూత్‌లో పొన్నూరు వైసీపీ అభ్యర్థి

- సిబ్బంది, ఓటర్లకు ప్రలోభాలపై విమర్శలు
- ఓటర్లు నిలదీయడంతో బయటకు...


పొన్నూరు, మహానాడు:
పొన్నూరు వైసీపీ అభ్యర్థి అంబటి మురళీకృష్ణ చింతలపూడి గ్రామంలోని 249వ నెంబరు పోలింగ్ బూత్‌లో దర్జాగా కుర్చీ వేసుకుని కూర్చున్నాడు. ఓటర్లను, పోలింగ్ సిబ్బందిని ప్రభావితం చేసేందుకు ప్రయత్నించడంతో ఓటర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు.

విషయం తెలుసుకున్న తెలుగుదేశం అసెంబ్లీ అభ్యర్థి ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ కుమార్తె ధూళిపాళ్ల వైదేహి ఆ కేంద్రానికి వెళ్లి పోలింగ్ ఆఫీసర్‌ను ప్రశ్నించారు. దీంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో అంబటి మురళీకృష్ణ బూత్‌లో నుంచి బయటకు వెళ్లిపోయారు. మరో వైపు పోలింగ్ సిబ్బంది కూడా ఆయనకు కూర్చునే హక్కు ఉందని ఓటర్లతో వాదిస్తూ ఆయనను సమర్థిస్తూ మాట్లాడడం గమనార్హం.

### గాజు గ్లాస్‌కు ఓటేయమంటే...

## ఫ్యాన్‌కు ఓటేశారు!

- వీరవాసరంలో పోలింగ్ సిబ్బంది నిర్వాకం
- ఓటు వేసేందుకు సాయం కోరిన వృద్ధుడికి షాక్



అమరావతి, మహానాడు:
నడవలేని స్థితిలో ఉన్న వృద్ధుడు ఓటు వేసేందుకు సాయం కోరితే ఎన్నికల సిబ్బంది అత్యుత్సాహం ప్రదర్శించారు. గ్లాస్ గుర్తుకు ఓటేయమంటే...ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసిన వైనం పశ్చిమగోదావరి జిల్లా భీమవరం నియోజకవర్గం వీరవాస రంలో జరిగింది. గ్రామానికి చెందిన గుబ్బల నాగేశ్వరరావు ఓటు వేయడానికి పోలింగ్ స్టేషన్ దగ్గరకు వచ్చాడు. ఆయన నడవలేని స్థితిలో ఉండటంతో సిబ్బంది సాయంతో బ్యాలెట్ కేంద్రంలోకి వెళ్లాడు. మిషన్‌పై అవగాహన లేకపోవడంతో గాజు గ్లాస్ గుర్తుకు ఓటు వేయాలని నాగేశ్వరరావు చెబుతుండగానే పోలింగ్ సిబ్బంది ఫ్యాను గుర్తుకు ఓటు వేశారు. దీంతో తనకు న్యాయం చేయాలంటూ నాగేశ్వరరావు నిరసన వ్యక్తం చేశారు.

### ప్రజాస్వామ్యం హైజాక్‌తో


## ప్రజల్లో తిరుగుబాటు

- వైసీపీ బెదిరింపులకు తలొగ్గని ఓటర్లు
- హత్యలు, రక్తపాతంతో ప్రజాతీర్పును మార్చలేరు
- కలెక్టర్లకు సీఎం పేషీలోని ధనుంజయ్‌రెడ్డి ఆదేశాలు ఏమిటి?
- పోలింగ్ బూత్‌ల దగ్గర జగన్‌రెడ్డి ముఠా అరాచకాలు
- శాసనమండలి మాజీ చైర్మన్ ఎం.ఎ.షరీఫ్

అమరావతి, మహానాడు:
సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రక్రియలో జనాన్ని చూస్తుంటే ప్రజాస్వామ్య పండుగలా అనిపిస్తోంది. ప్రజల్లో వచ్చిన ఈ మార్పు తిరుగుబాటుకు నిదర్శనమని శాసనమండలి మాజీ చైర్మన్ ఎం.ఎ.షరీఫ్ అన్నారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఎన్డీఏ కూటమి నేతలతో కలిసి సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా వ్యతిరేక తను గమనించిన వైసీపీ శ్రేణులు అరాచకాలకు తెరలేపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాచర్లలో టీడీపీ అభ్యర్థి బ్రహ్మారెడ్డిపై దాడులకు తెగబడ్డారు. అతని కారును ధ్వంసం చేశారు. రిగ్గింగ్‌కు అవకాశం లేకుండా పోలింగ్ నిర్వహిస్తున్న ఏజెంట్లపై దాడులు చేసి బయటకు తరిమేశారు. నరసరావుపేటలో లావు శ్రీకృష్ణదేవరాయలు, అరవిందబాబు కార్లపై దాడులకు పాల్పడ్డారు. తాడిపత్రిలో ఎమ్మెల్యే పెద్దారెడ్డి, అతని కుమారుడు ప్రత్యక్షంగా దాడులకు తెగబడ్డారు. గుంటూరు ఎంపీ అభ్యర్థి మహిళలను కారుతో తొక్కించేందుకు ప్రయత్నించారు. చీరాలలో కొండయ్యపై దాడికి పాల్పడ్డారు. శ్రీకాకుళంలో గొండు శంకర్‌పై పోలింగ్ బూత్‌లోనే దాడి చేశారు. తిరువూరులో కేశినేని చిన్ని కారును ధ్వంసం చేశారు. ప్రజాస్వామ్యబద్ధంగా జరగాల్సిన ఎన్నికలను హైజాక్ చేసేందుకు జగన్ రెడ్డి ముఠా వ్యవహరించడం దుర్మార్గమన్నారు.

### ఓటమి భయంతో రిగ్గింగ్‌కు యత్నం

బీజేపీ అధికార ప్రతినిధి లంకా దినకర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కూటమిని గెలిపిం చుకోవాలని ముందుకు వచ్చారు. మధ్యాహ్నానికే ఏకంగా 60 శాతం వరకు పోలింగ్ పూర్తవడంతో వైసీపీ శ్రేణుల్లో ఆందోళన నెలకొంది. ధర్మవరంలో సత్యకుమార్ యాదవ్‌ను ఓడిరచే లక్ష్యంతో రిగ్గింగ్‌కు పాల్పడ్డారు. విజయవాడ పశ్చిమలో వైసీపీ అభ్యర్థి ఏకంగా పోలీసులపై వీరంగం



సృష్టించారు. గుంటూరులో బీజేపీ నేత సునీల్‌పై ఎమ్మెల్సీ అప్పిరెడ్డి దాడికి పాల్పడ్డారు.

రాజమండ్రిలో పోలింగ్ బూత్‌ల వద్ద బ్లేడ్ బ్యాచ్‌ని రంగంలోకి దింపాడు. తాడిపత్రిలో ఎస్పీ వాహనంపై ఎమ్మెల్యే పెద్దారెడ్డి తెగబడ్డాడు. తెనాలిలో ఓటరుపై ఎమ్మెల్యే అన్నాబత్తుని శివ కుమార్ దాడికి పాల్పడ్డాడు. ముఖ్యమంత్రి పేషీలో ఓఎస్డీగా ఉన్న ధనుంజయ్‌రెడ్డి వైసీపీ నేతలకు మేలు చేసేలా వ్యవహరించాలంటూ కలెక్టర్లకు సూచనలిస్తున్నారని ఆరోపించారు. జనసేన అధికార ప్రతినిధి కె.కె.శరత్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యం ప్రజలకు కల్పించిన ఓటుహక్కును హరించేలా వైసీపీ నేతలు వ్యవహరిస్తున్నారు. ఓటమి ఫిక్స్ అయిపోయిం దనే అసహనంతో దుర్మార్గాలకు పాల్పడు తున్నారు. ఓటరుపై తెనాలి ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ దాడి చేయడం హేయమని ఖండించారు.

## హింసాత్మక దాడులపై చర్యలు తీసుకోవాలి

- ఎన్నికల సంఘానికి కూటమి నేతల ఫిర్యాదు

అమరావతి, మహానాడు:
ఎన్నికల సంఘం అధికారులకు, పోలీసులకు మధ్య సమన్వయ లోపంతో హింసాత్మక దాడులు జరిగాయని, ఈ కారణంగా పోలింగ్ శాతం తగ్గినందువల్ల పోలింగ్ శాతం పెంచేందుకు చర్యలు చేపట్టాలని కూటమి నాయకులు సోమవారం రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముకేష్‌కుమార్ మీనాతో పాటు కేంద్ర ఎన్నికల అధికారికి వినతిపత్రం పంపించారు. వైసీపీ ఆగడాలను నిరోధించాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో బీజేపీ మీడియా ఇన్‌చార్జ్ పాతూరి నాగభూషణం, తెలుగుదేశం నేతలు వర్ల రామయ్య, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు ఉన్నారు.






### పోలింగ్ అక్రమాలకు

## కమాండ్ కంట్రోల్‌తో చెక్

- ప్రకాశం జిల్లా టీడీపీ ఆధ్వర్యంలో ఏర్పాటు
- ఎప్పటికప్పుడు అధికారులకు ఫిర్యాదులు

మంగళగిరి:
పోలింగ్‌లో అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ సభ్యులు చర్యలు తీసుకున్నారు. రాష్ట్ర పార్టీ సూచనల మేరకు టీడీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ నూకసాని బాలాజీ నేతృత్వంలో దీనిని ఏర్పాటు చేశారు. జిల్లాలోని అన్ని నియోజక వర్గాలలో వైసీపీ శ్రేణుల అరాచకాలు, పోలింగ్ కేంద్రాల్లో సమస్యలు, పోలింగ్ నిలిచిన కేంద్రాల్లో అదనపు సమయం, అదనపు పోలీసు బందోబస్తు కోసం ఎప్పటికప్పుడు రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయి పోలింగ్ అధికారులు, పోలీసులతో సమాచారాన్ని పంచుకు న్నారు. ఈ ఘటనలపై నియోజకవర్గ ఏఆర్ఓలకు, జిల్లా ఎన్నికల ఫిర్యాదు కేంద్రానికి ఎప్పటికప్పుడు సమాచారం అందజేశారు. టీడీపీ నాయకులకు తదనుగుణంగా సూచన లు చేశారు. కమిటీ సభ్యులుగా నూకసాని బాలాజీ, పార్టీ రాష్ట్ర రైతు అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాసులరెడ్డి, ప్రకాశం జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ వై.వి.సుబ్బారావు, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి బొద్దులూరి ఆంజనేయులు, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి మొగల్ కాలేషా బేగ్, టీడీపీ జిల్లా కార్యాలయ కార్యదర్శి డాక్టర్ పసుపులేటి పాపారావు, కనిగిరి నియోజకవర్గ మాజీ ఎంపీపీ బేరీ పుల్లారెడ్డి తదితరులు ఉన్నారు.

8

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ మంగళవారం 14, మే 2024

# 12 సీట్లలో బీజేపీ విజయం ఖాయం

- రేవంత్ మాటలు ఆయన అజ్ఞానానికి నిదర్శనం
- ఈటల రాజేందర్ @ షామీర్పేట నివాసం.

హైదరాబాద్, మహానాడు:

తెలంగాణలో బీజేపీ కార్యకర్తలు, నాయకులు, పార్టీని అభిమానించే ప్రజలు మోదీని తిరిగి ప్రధానిగా గెలిపించాలన్న ఆకాంక్షతో పెద్దఎత్తున ఆదరణ చూపారని బీజేపీ నేత ఈటెల రాజేందర్ అన్నారు. బీజేపీని గెలిపిస్తున్న తరుణంలో అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అమిత్ షా తొలి మీటింగ్‌లో 17 సీట్లలో 12 సీట్లు గెలవబోతుందని చెప్పారు. ఇవాళ చూసిన పరిస్థితిని బట్టి 12 సీట్లు పైనే గెలవనున్నాం. రేవంత్ రెడ్డి ఎన్నికల నిబం ధనలు ఉల్లంఘించి మాట్లాడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ ఓడిపోతుందన్న భావనతో వారు మాట్లాడిన మాట ఆక్షేపణీయంగా ఉంది. 2014లో కాంగ్రెస్ పార్టీ... మోదీ దేశానికి ప్రధానమంత్రి అయితే దేశం విచ్ఛిన్నమవు తుందని ఏద్కైతే మాట్లాడారో ఆ మూరపు వాదన తప్పని



తేలినా.. మళ్లీ దానినే ఇప్పుడు మాట్లాడటం ఆయన అజ్ఞానా నికి నిదర్శనమన్నారు. ఆయన తగిన మూల్యం చెల్లించు కుంటారని స్పష్టం చేశారు.

# బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్‌పై కేసు నమోదు

హైదరాబాద్, మహానాడు:

పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ జోరుగా కొనసాగుతున్న తరుణంలో బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్‌పై మరో కేసు నమోద్కైంది. ఆయన ఓటును వినియోగించుకునేందుకు మంగ ళ్ హాట్ పరిధిలోని ఎస్ఎస్‌కే జూనియర్ కళాశాలకు వెళ్లారు. పోలింగ్ బూత్‌లోకి వెళ్లిన ఆయన పోలింగ్ అధికారులపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఎన్నికల స్క్వాడ్ ఫిర్యాదు మేరకు మంగళ్ హాట్ పోలీసుస్టేషన్‌లో రాజాసింగ్‌పై కేసు నమోదు చేశారు.





సత్తెనపల్లి పట్టణం 52వ బూత్‌లో సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా మాజీ మంత్రి, సత్తెనపల్లి టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ ఓటుహక్కును వినియోగించుకున్నారు. ప్రతిఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకునేందుకు పెద్దఎత్తున తరలిరావడం మార్పునకు నిదర్శనమని పేర్కొన్నారు.



వినుకొండ: పోలింగ్ కేంద్రంలో ఓటు వేసిన వినుకొండ టీడీపీ అభ్యర్థి జి.వి.ఆంజనేయులు దంపతులు

# మరో వివాదంలో కేజ్రీవాల్ పీఏ

- కాల్ చేసి పిలిపించి దాడికి పాల్పడ్డారు
- మహిళా కమిషన్ మాజీ ఛైర్‌పర్సన్ ఆరోపణ

న్యూఢిల్లీ:

ఆమ్ ఆద్మీ పార్టీ మరో వివాదంలో చిక్కుకుంది. ఆప్ రాజ్యసభ ఎంపీ, ఢిల్లీ మహిళా కమిషన్ మాజీ ఛైర్‌పర్సన్ స్వాతి మలివాల్ సీఎం కేజ్రీవాల్ నివాసంలో ఆయన సహాయకుడు తనపై దాడి చేశారని ఆరోపించారు. సీఎం నివాసం నుంచి రెండుసార్లు పీసీఆర్ కాల్ చేసి సీఎం పీఏ బిభవ్‌కుమార్ తనపై దాడికి పాల్పడ్డారని ఆరోపణలు చేశారు. ఈ ఘటనపై డీసీపీ మనోజ్ మీనా స్పందించారు. ముఖ్యమంత్రి నివాసం నుంచి ఉదయం 9.34 గంటల సమయంలో పోలీసులకు ఫోన్ కాల్ వచ్చింది. దీంతో పోలీసులు సివిల్ లైన్స్‌లోని సీఎం నివా సానికి చేరుకున్నారు. కానీ ఆమె అక్కడ కన్పించలేదని, కొద్దిసేపటికి స్టేషన్‌కు వచ్చిన స్వాతి తర్వాత ఫిర్యాదు చేస్తానంటూ వెళ్లిపోయిన ట్లు వివరణ ఇచ్చారు.

### ఎవరీ బిభవ్‌కుమార్?

బిభవ్‌కుమార్ గత కొన్నిరోజులుగా వార్తల్లో నిలిచారు. ఆయన ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ వ్యక్తిగత కార్యదర్శిగా పనిచేశారు. ఆయన నియామకం చట్టవిరుద్ధమని విజిలెన్స్ విభాగం తొలగించింది. మరోవైపు ఎక్సైజ్ పాలసీకి సంబంధించిన మనీ లాండరింగ్



కేసు, ఢిల్లీ జల్ బోర్డులో అక్రమాలకు పాల్పడ్డారనే కేసుల్లో ఆయన ఈడీ విచారణ కూడా ఎదుర్కొంటున్నారు. ఫిబ్రవరిలో బిభవ్‌కుమార్, ఆప్ ఎమ్మెల్యే ఎన్డీ గుప్తాకు సంబంధిం చిన 12 ప్రాంతాల్లో ఈడీ దాడులు చేపట్టింది. గత నెలలో ఎక్సైజ్ పాలసీ కేసుకు సంబంధించి బిభవ్‌కుమార్‌ను ఈడీ ప్రశ్నించింది. కొన్ని పత్రాలకు సంబంధించి వివరణ కోరినట్లు సమాచారం. మరోవైపు కేజ్రీవాల్ అరెస్టు సమయంలో స్వాతి మలివాల్ మౌనం వహించారు. ఆ సమయంలో ఆమె భారత్‌లో లేరు. కేజ్రీవాల్ జైలులో ఉన్నంకాలం ఎలాంటి ప్రకటనలు కూడా చేయకపోవడం గమనార్హం.

# ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాథ్‌పై దాడికి యత్నం

- వైసీపీ గూండాలను అడ్డుకున్న సెక్యూరిటీ
- కంభంపాడు పోలింగ్ బూత్ దగ్గర ఉద్రిక్తత

తిరువూరు:

టీడీపీ విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్ తిరువూరు అసెంబ్లీ నియోజకవర్గంలో ఆరు పోలింగ్ కేంద్రాలను సోమవారం సందర్శించారు. ఈ నియోజక వర్గంలో కేశినేని శివనాథ్ వెళ్లిన కంభంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోలింగ్ బూత్ కేంద్రం వద్ద వైసీపీ గుండాలు బరితెగించారు. ఆయనను రెచ్చగొట్టేందుకు అసభ్య పదజాలంతో దూషించారు. శివనాథ్ క్షణికావేశానికి లోనుకాకుండా శాంతియుతంగా వ్యవహరించారు. బయటకు వచ్చే సమయంలో కూడా దాడికి యత్నించగా సెక్యూరిటీ సిబ్బంది కారు ఎక్కించి రౌడీ మూకల నుంచి తప్పించారు. ఈ క్రమంలో వైసీపీ గుండా లు కేశినేని శివనాథ్ బృందంపై కూడా ఇటుక రాళ్లతో దాడి చేశారు. అక్కడ పోలీసులు ఉన్నా వైసీపీ గుండాలు రెచ్చిపోవటం ఓటర్లను ఆశ్చర్యానికి గురిచేసింది. కేంద్ర బలగాలు రావటంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది. జరిగిన సంఘటనపై ఎన్నికల



అధికారులకు ఫిర్యాదు చేశారు.


ఈ కార్యక్రమంలో ఎ.కొండూరు మండల పార్టీ అధ్యక్షుడు గద్దె కృష్ణారెడ్డి, ఎన్టీఆర్ జిల్లా తెలుగు రైతు సంఘం అధ్యక్షుడు చెరుకూరి రాజేశ్వరరావు, తెలుగు యువత గంపలగూడెం మండల అధ్యక్షుడు ఎంఆర్‌కే పాల్గొన్నారు.

# నల్గొండ పార్లమెంటులో గెలుపు ఖాయం

- ఓటేసిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు
- కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి

నలొండ, మహానాడు:

నల్గొండ పార్లమెంట్ ఎన్నికల్లో ఓటుహక్కు వినియోగించుకున్న ఓటరు మహాశయులకు కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. తన గెలుపు కోసం కష్టపడిన మంత్రులు, శాసన సభ్యులు, డీసీసీ అధ్యక్షులు, మున్సిపల్ చైర్మన్లు, ఎంపీపీలు, ఆయా మండలాధ్యక్షులు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, కౌన్సిలర్లు, గ్రామ శాఖ అధ్యక్షులు, వార్డు మెంబర్లు, బూత్ స్థాయి ఇన్‌చార్జులు, కార్యకర్తలు, ఇండియా కూటమి భాగస్వామ్య పార్టీలకు ధన్యవాదాలు తెలియజేశారు. ప్రధానంగా ఓటేసిన సబ్బండ వర్గాల ఓటర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నల్గొండ పార్లమెంట్ పరిధిలో 70 శాతానికి పైగా పోలింగ్ నమోదు కావడంపై హర్షం వ్యక్తం చేశారు. హైదరాబాద్ నుంచి వచ్చిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. పోలింగ్ సరళిని చూస్తే భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.





# అంబటి రాంబాబు కనుసన్నల్లో రిగ్గింగ్

- రెండు చోట్ల రీ పోలింగ్ జరపాలి
- సత్తెనపల్లి టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ

సత్తెనపల్లి, మహానాడు:

సత్తెనపల్లి నియోజకవర్గంలో పలు గ్రామాల్లో వైసీపీ శ్రేణులు రిగ్గింగ్‌కు పాల్పడ్డారని సత్తెనపల్లి టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. సోమవారం ఆయన టీడీపీ నేతలతో కలిసి విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. ఓటమి భయంతో రాష్ట్రంలో వైసీపీ నాయకులు గొడవలు సృష్టించారని మండి పడ్డారు. పథకం ప్రకారమే గ్రామాల్లో వైసీపీ నాయకులు దాడులు చేశారని, అంబటి రాంబాబు చాగంటివారిపాలెం బూత్‌లో రిగ్గింగ్‌కు పాల్పడ్డారని తెలిపారు. లంకెలకూరపాడు, చాగంటివారి పాలెంలో రీ పోలింగ్ నిర్వహించాలని ఆర్వోకు ఫిర్యాదు చేసినట్లు వివరించారు. జగన్ జైలుకు వెళ్లడం ఖాయం. వైసీపీలో ఓటమి భయం పట్టుకుందని తెలిపారు.

# చెవిరెడ్డి...మా బూత్‌లో ఏం పని?

- ఒంగోలు వైసీపీ ఎంపీ అభ్యర్థికి చేదు అనుభవం
- తరిమేసిన వీరభద్రాపురం గ్రామస్తులు

యర్రగొండపాలెం, మహానాడు:

పోలింగ్ బూత్ నుంచి ఒంగోలు వైసీపీ ఎంపీ అభ్యర్థిని తరిమేసిన ఘటన ప్రకాశం జిల్లాలో చోటుచేసుకుంది. ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం మండలం వీరభద్రాపురం గ్రామం టీడీపీకి కంచుకోట. గ్రామంలో టీడీపీకే ఓటింగ్ ఎక్కువగా వస్తుందని ఓర్వలేక ఒంగోలు వైసీపీ ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఎలాగైనా పోలింగ్ అపాలని ప్రయ త్నించారు. అంతకుముందే సంతనూతలపాడు ఎమ్మెల్యే సుధాకర్, వైసీపీ నేత వెన్నా హనుమారెడ్డి, యర్రగొండపాలెం మండల వైసీపీ నేతలు బూత్ లోపల ఓటర్లను భయాం దోళనలకు గురిచేశారు. తమ ప్రయత్నం విఫలం అవ్వడంతో డైరెక్ట్‌గా చెవిరెడ్డినే రంగంలోకి దింపి గందరగోళం సృష్టించాలని చూశారు. ఒక వైపు పోలీసులు వారికి అనుకూలంగా వ్యవహరించే ప్రయత్నం చేశారు. బూత్‌లోకి దూసుకెళ్లాలని చూసిన చెవిరెడ్డిని టీడీపీ బూత్ ఏజెంట్లు అడ్డుకున్నారు.

ఇదివరకే ఒకసారి మీ నాయకులు వచ్చి అడ్డుకుని మళ్లీ మీరు వచ్చి ఇలా చేయడం ఏంటని, బూత్‌లో మీకు పనేంటని అభ్యంత రం వ్యక్తం చేశారు. దీంతో రంగంలోకి దిగిన ఎన్నికల అధికారులు చెవిరెడ్డిని బయటకు తోలుకు పోయారు. దాదాపు రెండు గంటల హైడ్రామా అనంతరం పోలింగ్ ప్రశాంతంగా ముగించారు. యర్రగొండపాలెంలో వైసీపీ ఓటమి ఖాయమని తెలిసి ఓర్వలేక ఇలా గ్రామాలలో దాడులను సృష్టిస్తున్నారని టీడీపీ నాయకులు ఆరోపిస్తున్నారు.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144